నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
బుధవారం | 26 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత



నవతెలంగాణ-జహీరాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్టు డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నికల బందోబస్తు నిర్వహణకు వచ్చిన సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద 144 సెక్షన్ ఉంటు ందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఇద్దరు సీఐలు, పదిమంది ఎస్సైలు, పదిమంది హెడ్ కానిస్టేబుళ్ళు, 60 మంది కానిస్టేబుల్‌లతో ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లు శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అలజడులను, అల్లర్లను సృష్టించేందుకు ప్రయత్నిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు శివలింగం, హనుమంతు ఎస్సైలు కాశీనాథ్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 28న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



నవతెలంగాణ-జోగిపేట

జోగుపేట ప్రభుత్వ నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ఈనెల 28వ తేదీన జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టీఎస్ కేసీ ఆధ్వర్యంలో వట్‌పల్లి మండలంలోని పార్వతమ్మ ఫ్యూచర్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అగ్రికల్చర్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2023-2024, 2024-2025 అకాడమీ ఇయర్స్ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన యువకులు గూగుల్ స్కానర్ ద్వారా తమ యొక్క అప్లికేషన్‌లు ఫీల్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గీతంలో 'పట్టణ స్థిరత్వానికి మూలస్థంభాలు'పై అధ్యాపక

- ఆర్కిటెక్చర్ కౌన్సిల్ (సీవోఏ) సౌజన్యంతో నిర్వహణ
- అర్హులకు ధ్రువీకరణ పత్రాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీవోఏ) సహకారంతో హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ), 'పట్టణ స్థిరత్వానికి మూలస్థంభాలు'పై అధ్యాపక శిక్షణా కార్యక్రమాన్ని (టీటీపీ) మార్చి 17 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనుంది. ఇది నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో స్థిరమైన పట్టణ అభివృద్ధి యొక్క కీలకమైన అవసరాన్ని పరిష్కరిస్తుందని విశ్వసిస్తున్నారు. పూణేలోని సీవోఏ-టీఆర్సీ డైరెక్టర్ ప్రొఫెసర్ జయశ్రీ దేశ్ పాండే నేతృత్వంలో, గీతం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బీ.ఎస్. కీర్తి నాయుడు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు. పర్యావరణ, సామాజిక, ఆర్థిక స్థిరత్వం అనే మూడు కీలక స్తంభాలపై దృష్టి సారించడం ద్వారా సమకాలీన పట్టణ సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన జ్ఞానం, సాధనాలతో విద్యావేత్తలు, భాగస్వాములను సన్నద్ధం చేయడం దీని లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, నిర్వాహకులు, విధాన రూపకర్తలను ఒకచోట చేర్చడం ద్వారా, ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు స్థితి స్థాపకమైన, స్థిరమైన నగరాలను సృష్టించడానికి అర్థవంతమైన చర్చలు, వినూత్న పరిష్కారాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తోంది. సామాజిక, వారసత్వ, ఆర్థిక, పర్యావరణ రంగాలలో స్థిరత్వంపై విద్యా, పరిశ్రమ రంగాల నుంచి ప్రముఖ వక్తలు పాల్గొని శిక్షణ ఇవ్వనున్నారు. పట్టణ స్థిరత్వం కోసం ఉత్తమ పద్ధతులు, వ్యూహాలను అన్వేషించడానికి ఇది ఓ వేదికగా తోడ్పడనుంది. ఈ కార్యక్రమ సారాంశాన్ని పుస్తక రూపంలో ప్రచురించడంతో పాటు శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేయనున్నారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు మార్చి 11వ తేదీలోగా గూగుల్ ఫారమ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం కార్యక్రమ సమన్వయకర్తలు 9704 072 387, 9949 807 144లను సంప్రదించాలి, లేదా kbogadi@gitam.edu / gvaddipa@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలి.

ఖేడ్‌లో మెగా మెడికల్ క్యాంపు ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో అశోక్ కుమార్ శేట్కర్ కాంప్లెక్స్‌లో మంగళవారం బిగ్బి టీవీ నేత్రం ఐ మహాన్వి కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ యాజమాన్యం బృందం, వైద్యులు, సిబ్బందులు, తాహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, హన్మండ్లు మాజీ కౌన్సిలర్, శంకర్ ముదిరాజ్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

జాతర కోసం స్పెషల్ బస్సులు ప్రారంభం



నవతెలంగాణ-జహీరాబాద్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ డిపో నుంచి ఝరాసంఘం, ఏడుపాయల జాతరకు బస్సులు ప్రారంభించిన ట్టు డీఎం జాకీర్ హుస్సేన్ తెలిపారు. ఝరాసంఘం జాతరకు స్థానిక డిపో నుంచి ప్రతి 30 నిమిషాలకు ఒక బస్సు ఉంటుందన్నారు. బుధవారం నుంచి మూడు రోజులపాటు ఏడుపాయలు, ఝరాసం ఘంకు జాతర స్పెషల్ బస్సులు నడుపబడతాయన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

వట్‌పల్లి స్టేషన్‌కు బారికేడ్లను అందజేసిన పద్మావతి ఆసుపత్రి



నవతెలంగాణ-వట్‌పలి

మండల కేంద్రమైన వట్‌పల్లిలో అతిత్వరలో ప్రారంభించబోయే పద్మావతి ఆసుపత్రి యజమాన్యం.. పద్మావతి ఆసుపత్రి పేరుతో స్థానిక పోలీస్ స్టేషన్‌కు బారికేడ్లను విరాళంగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై విట్టల్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా సంక్షేమంలో భాగంగా అధిక స్పీడును అదుపు చేసేందుకు బారికేడ్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. నేటి నుండి వెంకట కఖాజా దర్గా ఉత్సవాలు ప్రారంభం కానున్న క్రమంలో బందోబస్తుగా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా బారికేడ్లు ఎంతగానో ప్రయోజనకంగా ఉంటాయన్నారు. ట్రాఫిక్ ను నియంత్రించేందుకు బారికెడ్లను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి ఆసుపత్రి యజమాన్యం దుర్గేష్, షఫీ, రమణ, శ్రీశైలం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా సామాగ్రి పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని గోపులారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి, పదో తరగతి విద్యార్థులకు వొక్సన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. యూనివర్సిటీ ప్రతినిధులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ రాజు, అసోసియేట్ ప్రొఫెసర్ నవీన్ ఆధ్వర్యంలో ఈ సామగ్రి అందజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, కాంగ్రెస్ యువనాయకులు ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కన్సాన్పల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధి లోని కన్సాన్పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. కలెక్టర్‌గా షరీఫ్ బాబా, డీఈవోగా సాయితేజ, ఎంఈఓ సంజన, ప్రధానోపాధ్యాయులు అక్షిత, టీచర్స్ దివ్యశ్రీ, నాగరాణి, పద్మశ్రీ, ప్రణీత్, ఈశ్వర్, కీర్తన లు వ్యవహరించారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, దేవదాస్, మానసవీణ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు పోరాటం

- 40 వేల మంది జీవితాల్ని బుగ్గిపాలు చేయొద్దు
- పచ్చటి పారెస్ట్‌లో కారుసిచ్చు పెట్టొద్దు
- పంటలు పాడైతే రైతులు బతికేదెట్ల
- ప్యారానగర్‌ను మరో జవహార్‌నగర్ చేయొద్దు
- ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్యారానగర్‌లో చెత్త డంపింగ్ యార్డ్ పెట్టి గుమ్మడిదల మండలంలోని 40 వేల మంది జీవితాల్ని బుగ్గిపాలు చేయొద్దని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డంపింగ్ యార్డ్‌ను రద్ద చేయాలని, ప్యారానగర్‌లో జరుగుతున్న పనుల్ని ఆపాలని, పోలీస్ పికెట్, రైతులపై పెట్టిన కేసుల్ని ఎత్తివేయాలని తీర్మానం చేశారు. డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేసే వరకు ప్రజా సంఘాల పోరాట వేదిక జేఏసీతో కలిసి పోరాటాన్ని కొనసాగిస్తుందని పేర్కొన్నారు. సంతకాల సేకరణ, ఇతర పోరాటాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే చెత్త డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పచ్చటి అడవుల మధ్య చెత్త కుంపటి పెట్టి పర్యావరణాన్ని దెబ్బతీయొద్దన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పచ్చటి అడవుల్ని కాపాడాల్సిన అధికారులు నర్సాపూర్ పారెస్ట్ నడుమ డంపింగ్ యార్డ్‌కు ఎలా అనుమతులిచ్చారని ప్రశ్నించారు. చెత్త డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో పొగయ్యే 7500 మెట్రిక్ టన్నుల చెత్తను తెచ్చి జవహార్‌నగర్‌లో పోస్తున్నందున ఆ ప్రాంతమంతా పర్యావరణం దెబ్బతిని ప్రజలు జీవించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కొత్తగా ప్యారానగర్‌లోనూ చెత్త డంపింగ్ యార్డ్ పెట్టి గుమ్మడిదల, నర్సాపూర్ ప్రాంతాన్ని పాడు చేయవద్దని కోరారు. రోజుకు 2 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తెచ్చి పోయడం వల్ల చుట్టుపక్కల గ్రామాలన్నీ గాలి, జల కాలుష్యంతో నిండిపోతాయన్నారు. ఫలితంగా ప్రజలు స్థానికంగా నివశించలేని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. మరో పక్క రెండు మూడు పంటలు పండే పంటలన్నీ దెబ్బతింటాయని, తద్వారా రైతులు పంట పొలాల్ని వదిలేసి వలసెళ్లి పోవాల్సి వస్తుందన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల వాయు, జల కాలుష్యమేర్పడడమే కాకుండా భూగర్భ జలాలు కలుషితమవుతాయన్నారు. దిగువన ఉన్న చెర్వులు, కుంటల్లోకి కాలుష్య వర్థాలు చేరితే కనీసం పక్షులు, ఇతర జీవరాసులకు తాగే నీళు కూడా లేకుండా పోతాయన్నారు. నర్సాపూర్ అడవుల్లో ఇప్పటికే పర్యాటకులు సందర్శించేందుకు ఆలయాలు, పార్కులున్నాయని, రాబోయే కాలంలో ఈ ప్రాంతం మరింత పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలున్నాయన్నారు. చెత్త తెచ్చి పోయడం వల్ల కనీసం గాలిని కూడా పీల్చుకోలేని దుస్థితి నెలకొంటుందన్నారు. రాంకీ సంస్థ లాభాల కోసం జీహెచ్ఎంసీ, రెవెన్యూ, పారెస్ట్ అధికారులు గుట్టిగా అనుమతివ్వడం, భూమిని కేటాయించడం చేస్తున్నారన్నారు. సర్వే నెంబర్లు లేని భూమి అని పంచనామ రిపోర్టులో పేర్కొని జీహెచ్ఎంసీకి 152 ఎకరాల భూమిని ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. భూమి కేటాయింపే చట్ట విరుద్ధంగా చేశారన్నారు. రైతుల భూముల్ని సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించాలని హైకోర్టు ఆదేశించినా అధికారులు ఎందుకు పట్టించుకోలేదన్నారు. రాంకీ సంస్థ చెప్పగానే మాత్రం ఆగమేఘాల మీద అధికారులు డంపింగ్ యార్డ్ పనుల్ని చేస్తున్నారన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రజలు శాంతియుత పద్ధతిలో ఆందోళనలు చేస్తున్నారన్నారు. ప్రజా సంఘాలు ప్రజల పోరాటానికి మద్దతివ్వడంతో పాటు ప్రత్యక్ష కార్యక్రమాల్లోనూ పాల్గొంటామన్నారు. ప్యారానగర్, నల్లవల్లిలో డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని, గుమ్మడిల పరిసర ప్రాంతాల్లో పోలీస్ పికెట్‌ను ఎత్తివేయాలని, రైతులపై పెట్టిన కేసుల్ని కొట్టివేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం స్పందికపోవడం దుర్మార్గం: గొల్లపల్లి జయరాజు

ప్రజాభిప్రాయానికి వ్యరేకంగా పెట్టిన డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రజలు 20 రోజులుగా పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు అన్నారు. డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల ఆ ప్రాంతంలోని పంట పొలాలన్నీ పడావు పడతాయన్నారు. పంటల్లేకుండా పోతే రైతులు ఎలా జీవించాలని ప్రశ్నించారు. నిత్యం హైదరాబాద్ ప్రజల అవసరాల కసం కూరగాయాలు పండించి రవాణా చేసే రైతుల పొలాల్లో చెత్త పోయడం దుర్మార్గమన్నారు. రైతులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ రైతు సంఘం సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందన్నారు. ప్రజల పక్షాన రైతు సంఘం కూడా పోరాడుతుందన్నారు.

పచ్చటి పల్లెల్ని కాలుష్య కుంపటి చేయొద్దు:కె.రాజయ్య

పంటలు పండే పచ్చటి పల్లెల్లో కాలుష్య కుంపటి పెట్టొద్దని ప్రజా సంఘాల పోరాట వేదిక కన్వీనర్ కె.రాజయ్య అన్నారు. ప్యారానగర్ డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలంలో సగం ప్రాంతం పారిశ్రామిక కాలుష్యం వల్ల దెబ్బతిన్నదని, తాజాగా డంపింగ్ యార్డ్ పెట్టి గ్రామాలను కూడా దెబ్బతీయొద్దని కోరారు. ప్యారానగర్‌లో మొదలైన పోరాటం మండలం, జిల్లా, రెండు జిల్లాలకు వ్యాప్తించిందన్నారు. రాబోయే కాలంలో హైదరాబాద్ వరకు పోరాటాన్ని తీసుకెళ్తామన్నారు. ప్రజలు ఐక్యంగా పోరాడితే ప్రభుత్వం దిగిరాక తప్పదన్నారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటంలో కార్మికులు, ఇతర ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు.

గ్రామీణ బతుకులు ఛిద్రం:ఎం.నర్సింహులు

ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజల బతుకులు ఛిద్రమవుతాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహులు అన్నారు. జీహెచ్ఎంసీ ఏక పక్షంగా డంపింగ్ యార్డ్‌ను పెట్టడం సరైందికాదన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల కలిగే నష్టాలు, కష్టాలు ఏమిటో జవహర్‌నగర్ చూస్తే అర్థమవుతుందన్నారు. ప్యారానగర్‌లో కూడా అక్కడి పరిస్థితుల్ని సృష్టిస్తే ఇక్కడి వ్యవసాయం, గ్రామాలు, ఇతర వృత్తిదారులు ఏమై పోవాలని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం సాగుతున్న పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణంగా మద్దతు ఇస్తుందన్నారు.

రాంకీ లాభాల కోసమే డంప్ యార్డ్: అతిమేల మాణిక్

కార్పొరేట్ సంస్థ రాంకీ లాభాల కోసమే ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను పెడుతున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. రాంకీ సంస్థ మాయ మాటలు చెప్పి జవహార్‌నగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టిందన్నారు. ఏలాంటి కాలుష్యం ఉండదని ఎన్నో మాటలు చెప్పి ప్రజల జీవితాల్ని దెబ్బతీసిన పరిస్థితి ఉందన్నారు. ప్యారానగర్‌లోనూ చెత్త పోసి ప్రాసెస్ పేరిట లాభాలు గడించాలని రాంకీ సంస్థ చూస్తుందన్నారు. కార్పొరేట్ల దోపిడి కోసం ప్రజల జీవితాల్ని ఫణంగా పెట్టొద్దన్నారు. డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు నర్సింహ్మారెడ్డి, జేఏసీ నాయకులు మల్లేశం గౌడ్, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లలిత, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి నాగభూషణం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎ.మహేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, నాగేశ్వర్‌రావు, సోషల్ మీడియా ఇంచార్జీ సురేష్, సీఐటీయూ నాయకులు నర్సింహులు కూడా ప్రసంగించారు.

వ్యాపారం కోసం బస్టాండ్‌లా?

- 50 మీటర్లలో 7 బస్టాండ్ షెడ్‌లు
- ఒక్కటి కూడా ప్రయాణికులకు ఉపయోగంగా లేని వైనం.



నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రయాణికులకు ఉపయోగంగా, ఆసరాగా ఉండాల్సిన బస్టాండ్ షెడ్ లు వ్యాపార సముదాయంగా మారాయి. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా ప్రాంతంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయానికి దగ్గరలో సుమారు 7 బస్టాండ్ షెడ్‌లు ఉండగా ఒకటి కూడా ప్రయాణికులకు ఉపయోగంగా లేవు. బస్టాండ్‌ల రూపంలో ఉన్న షెడ్ లు వ్యాపార బోర్డ్‌ల కోసమే ఉన్నట్లు దర్శనమిస్తున్నాయి. 50 మీటర్ల పరిధిలో సుమారు 7 బస్టాండ్ల నిర్మాణం దేని కోసం చేశారు. బస్సులు కూడా ఎక్కువ రాకపోకలు ఈ ప్రాంతంలో సాగించవు. షెడ్లలో ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చీలు గాని నిలబడేందుకు కూడా వీలుగాని పరిస్థితిలో దర్శనమిస్తాయి. అలాంటప్పుడు 50 మీటర్ల పరిధిలో సుమారు 7 బస్టాండ్ షెడ్ లు డబ్బులు ఖర్చు చేసి ఎవరు ఎందుకు నిర్మించారనేది ప్రశ్న. పెద్దపెద్ద వ్యాపార సముదా యాలకు అడ్వర్టైజ్మెంట్ ఏర్పాటు చేసుకునేందుకు వాటిని వినియోగిస్తున్నారు తప్పా ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడేలా లేవని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. అసలు ప్రైవేట్ వ్యాపార బోర్డులు వేసుకునేందుకు ఎందుకు అనుమతులను అధికారులు ఇచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎవరికి నచ్చినట్లు వాళ్ల ఏర్పాటు చేస్తున్నారా? ఒకవేళ ప్రైవేట్ సంస్థలు బోర్డులను ఏర్పాటు చేస్తే ప్రభుత్వ అధికారులు వాటిని తొలగించాల్సింది పోయి ఫైన్లు వేయాల్సింది పోయి అలాగే చూస్తూ వాటి ముందు నుండే నిత్యం ప్రయాణిస్తున్నప్పటికీ గమనించనక పోవడం ఎంతవరకు సమంజసమని మండిపడుతున్నారు. ఈ అడ్వర్టైజ్మెంట్ బోర్డ్‌ల వల్ల తరచూ ఈ ప్రాంతంలో ప్రయాణం చేసే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. బోర్డులను చూసుకుంటూ వాహనాలు నడపడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంట న్నాయి. ప్రజలకు ఉపయోగం లేని ఈ బస్టాండ్ షెడ్లను తొలగించాలి అని స్థానికులు కోరుతున్నారు. అసలు తెల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు బస్టాండ్లలో ఏర్పాటుచేసిన వ్యాపార బోర్డులకు టాక్స్ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారో లేక ఏ లాభం కోసం వ్యాపార సముదాయాలకు సహకరిస్తున్నారో తెలపాలంటున్నారు. సొంత వ్యాపారాల కోసం, కొందరికి లాభార్జన కలిగించే వాటికి అధికారులు వత్తాసు పలుకుతూ సహకరించడం సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో మంగళవారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బంగ్లా భారతిలు హాజరై.. విద్యార్థులు తయారుచేసిన విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను, ప్రదర్శన బోర్డులను తిలకించారు. ఈ ప్రాజెక్ట్‌ల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు వారి ప్రతిభను చాలా చక్కగా కనబరచడం జరిగిందని, ఇలాంటి సైన్స్ ఫెయిర్‌ల వల్ల విద్యార్థుల్లోని సృజనాత్మకతను బయటకు తీయవచ్చు అన్నారు. ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందిం చారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ గడీల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండలాధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, పాఠశాల కరస్పాండెంట్ రఘువర్దన్ రెడ్డి, పాఠశాల వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, డైరెక్టర్లు అమరేందర్ రెడ్డి, నీలకంఠ, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రణీత రెడ్డి, మాజీ కౌన్సిలర్‌లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో 'ఇష్టా' కళాశాల నిర్వహణ

- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్
- ఇష్టా జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ





నవతెలంగాణ-పటాన్‌చెరు

నాణ్యత ప్రమాణాలతోనే ఇష్టా జూనియర్ కళాశాల నిర్వహణ కొనసాగుతున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి (డిఐఈఓ)గోవింద్ రామ్ అన్నారు. పటేల్‌గూడలోని ఇష్టా జూనియర్ కళాశాలలో నాసిరకం భోజనం వడ్డిస్తున్నారనే వచ్చిన వార్తలపై మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌ను పరిశీలించడంతోపాటు విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలకు గుర్తింపు లేదనే ప్రచారం అసత్యమని, గుర్తింపు ఉంది కాబట్టే విద్యార్థులు పరీక్ష రాయడానికి ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా హాల్ టికెట్లు అందజేశామన్నారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇష్టా జూనియర్ కాలేజీలోకి బయట వ్యక్తులు వచ్చి న్యూసెన్స్ చేశారని అన్నారు. విద్యాశాఖ నిబంధనల ప్రకారమే కళాశాల నిర్వాహణ కొనసాగుతుందని చెప్పారు. జిల్లా అధికారితో పాటు ఇష్టా జూనియర్ కాలేజీ అకాడమిక్ డీన్, ప్రేమ్ కుమార్, ప్రిన్సిపల్ దీప, తదితరులు ఉన్నారు.

దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలని, కేంద్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని జనాభా పద్ధతిలో కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయిస్తూ సవరణలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌లో వివిధ సామాజిక సంఘాల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించ లేదన్నారు. రూ.50 లక్షల 65 వేల కోట్ల బడ్జెట్లో కేవలం తూతూ మంత్రంగా సామాజిక తరగతుల సంక్షేమానికి అభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు. విద్యా వైద్యానికి వ్యవసాయానికి గతం కంటే నిధులు తగ్గించిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. గత బడ్జెట్ కంటే నిధులు కోత పెట్టిందన్నారు. బడా బడా కార్పొరేట్లకు లక్షల కోట్ల దోచి పెడుతున్న ప్రభుత్వం. కార్మికులు, పేదలు, రైతులు, ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ మహిళలకు, వికలాంగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. ఈ దేశంలో కోట్లాది మంది ప్రజల సంక్షేమం అనే విషయం కేంద్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని తెలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాన్షిరాం, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంబల్ సంతోష్, కొటారి నర్సింలు, దళిత సీనియర్ నాయకులు భీమా సేన, సామాజిక సంఘాల నాయకులు నర్సింలు, డివైఎఫ్ఐ నాయకులు అరుణ్, ఎస్ఎఫ్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు..

బాలికపై లైంగిక దాడి నిందితులను కఠినంగా శిక్షించాలి

- ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా చర్యలు చేపట్టాలి
- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు లలిత



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాది శివారు ప్రాంతాల్లో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు కాకుండా పోలీసులు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు లలిత డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో ఐద్వా జిల్లా కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇంటి బయట ఆడుకుంటున్న 8 ఏండ్ల చిన్నారిపై నిందితులు మద్యం మత్తులో లైంగిక దాడికి పాల్పడడం దారుణమన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. ఇదే ప్రాంతంలో జ్యోతిర్వాస్తు విద్యాపీఠం ఆవరణంలో భర్త కళ్ల ముందే మహిళపై అత్యాచార ఘటన జరిగిందని.. ఇలాంటి వరుస ఘటన నేపథ్యంలో విద్యార్థినులు, మహిళల్లో తీవ్ర భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ప్రభుత్వం సీసీ కెమెరాలతో నిఘా పెంచి పోలీసుల గస్తీ పెంచాలని ప్రజల్లో ఉన్న భయాందోళన తొలగించి విద్యార్థినులకు, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సినిమాలు, సాహిత్యం, ఇంటర్నెట్ మాధ్యమాల్లో హింస, అశ్లీలత అరికట్టాలని డిమాండ్ చేశారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుచేసి నిందితులకు వెంటనే కఠిన శిక్షలు పడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు సునీత, మమత, లక్ష్మీ, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తరపున ప్రచారం



నవతెలంగాణ - మునిపల్లి

మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి తరపున మునిపల్లి మండలంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. నరేందర్ రెడ్డిని గెలిపిస్తే విద్యావంతులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాండు కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మా ప్రాంతంలో డంపింగ్ యార్డ్ వొద్దు

- 21వ రోజు ఏకలవ్య సంఘం సభ్యుల నిరవధిక సమ్మె



నవతెలంగాణ-గుమ్మడిదల

పచ్చటి వ్యవసాయధారిత తమ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దని 21వ రోజైన మంగళవారం నల్లవల్లి, గుమ్మడిదల గ్రామ ఏకలవ్య సంఘం సభ్యులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బదనపురం వినోద్ మాట్లాడుతూ... నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. లేని పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామ హెచ్చరించారు. నల్లవల్లి, ప్యారానగర్, గుమ్మడిదల, కొత్తపల్లి, నాగిరెడ్డిగూడెం, బొంతపల్లి, దోమడుగు, అన్నారం తదితర గ్రామాల ప్రజలు డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు చేస్తున్నా. ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యహరిస్తున్నదని మండిపడ్డారు. సంబంధిత జిల్లా అధికారులు తప్పుడు నివేదికలు ఇవ్వడంతో ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందన్నారు. తప్పుడు నివేదికలు అందించిన రెవెన్యూ సంబంధిత అధికారులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. రైతుల విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకుని డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఏకలవ్య సంఘం సభ్యులు లక్ష్మయ్య, మైసయ్య, చంద్రయ్య రాజు, లక్ష్మయ్య ప్రవీణ్, బాలకృష్ణ, రాము, వీరేష్, బిక్షపతి, శ్రీను పాల్గొన్నారు.

కేతకిలో నంది వాహన సేవ



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోవరోజు మంగళవారం సాయంత్రం శేష వాహన సేవ పై గ్రామపురవీధులలో ఊరేగించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో మహాశివరాత్రి కి జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో పోలీస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. చివరి భక్తుడి వరకు స్వామి వారి దర్శనం అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. సీఐలు 2, ఎస్సైలు 9, ఏఎస్ఐలు 10, హెడ్ కానిస్టేబుల్ 15, కానిస్టేబులు 57 మంది ఉత్సవాల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు శాంతి భద్రతలకు సంబంధించి విఘుతం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకో వాలని సూచించారు. అంతకుముందు గర్భగుడిలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, ఈవో శివ రుద్రప్ప, జహీరాబాద్ పట్టణ,రూరల్ సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌రెడ్డికి మద్దతుగా నిర్మల జయప్రకాశ్‌రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-సదాశివపేట

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మద్దతుగా టీజీఐఐసీ చైర్మెన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. సీరియల్ నెంబర్-2 నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పట్టణంలోని భవిత, ప్రగతి, ఉజ్వల కళాశాలలోని లెక్చరర్లకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ గడిల రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సడాకుల కుమార్, సదాశివపేట పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మరియు కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, గుండు రవి, నాగరాజ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పాఠశాలలు, కళాశాలలకు సెలవులు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేడు, రేపు సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కు ముందు రోజు 26వ తేదీన పోలింగ్ ఏర్పాట్ల కోసం సెలవు ప్రకటించగా, 27న ఎన్నికల నిర్వహణ కోసం సెలవు ప్రకటించినట్లు తెలిపారు.

నేటి నుంచి ప్రత్యేక బస్సులు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మహాశివరాత్రి సందర్భంగా నారాయణఖేడ్ నుంచి ఏడుపాయల, కొప్పోలు జాతరకు టీజీఎస్ఆర్టిసి నారాయణఖేడ్ డిపో నుండి 31 ప్రత్యేక బస్సులను నేటి నుంచి నడుపుతున్నట్టు డీఎం మల్లేశం తెలిపారు. పెద్ద శంకరంపేట, బోడుమెట్పల్లి నుంచి బస్సులు నడుతున్నట్టు చెప్పారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు, సూపర్డెంట్ నందులాల్, వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, బీరయ్య యాదవ్, సంగీత, డిపో సూపర్వైజర్లు కంట్రోలర్స్ ఏడీసీలు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న నరోత్తం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం జరిగిన సీడీసీ మాజీ చైర్మెన్ కే.శేమొల్లయ్య మనవడు, రాజన్ కుమారుని వివాహ వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటుయం. ఆనంద్, ఈశ్వరప్ప, సామెల్, చెంగల్ జైపాల్, బబ్లూ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

శివరాజ్‌ను పరామర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేల్‌రూరల్

యూత్ కాంగ్రెస్ మండఅధ్యక్షులు శివరాజ్‌ను డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. మద్వార్ గ్రామానికి చెందిన శివరాజ్‌కు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. దాంతో ఆయన్ను చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించి.. యోగ క్షేమాలు తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, ఈశ్వరప్ప మాజీ సర్పంచ్, రామగౌడ్, కిష్టాగౌడ్, బి.రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విధులు సరిగ్గా నిర్వహించని ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలో ఎన్నికల విధులు సరిగ్గా నిర్వహించని ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను యాథేచ్ఛగా వైన్‌షాప్ యజమానులు ఉల్లంగిస్తున్నా ఎక్సైజ్ అధికారులు స్పందించండం లేదన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల పై చర్యలు తీసుకోవాలన్నారు.

అశోక్ కుమార్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం



నవతెలంగాణ-జోగిపేట

ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు వై.అశోక్ కుమార్‌ను కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం అని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అశోక్, ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పాటిల్ అన్నారు. జోగిపేట పట్టణంలో ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఓటర్లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. 36 ఏండ్లపాటు ప్రభుత్వ విద్యారంగంలో పనిచేసి, ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడుగా ఉన్న వై.అశోక్ కుమార్ ప్రభుత్వ విద్యారంగ రక్షణ కోసం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం, ఉద్యోగుల పాత పెన్షన్ సాధన కోసం ఉపాధ్యాయుల గొంతుకై చట్టసభలో పనిచేయడానికి సంసిద్ధంగా ఉంటారన్నారు. నీతిగా నిజాయితీగా ఉండి ఎమ్మెల్సీ నిధులని ప్రభుత్వ పాఠశాలల బాగుకోసం ఖర్చు పెడతాడని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పనిచేస్తాడని టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, ఇతర సంఘాల తరఫున హామీ ఇస్తు న్నామన్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేద్దామని వై.అశోక్‌కుమార్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుదామని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో నాయకులు చంద్రప్రకాష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

విద్యార్థుల్లోని సృజనాత్మకతను, ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని బొల్లారం మున్సిపల్ యువజన నాయకుడు వి ప్రవీణ్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని మల్లన్న బస్తీకి చెందిన బొల్లారం పబ్లిక్ స్కూల్ యజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ అండ్ ఫుడ్ ఫీస్ట్ కార్యక్రమాన్ని కొత్వాల్ హరికృష్ణ రెడ్డి, వి.ప్రవీణ్ రెడ్డి, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి మాటాడుతూ.. సైన్స్ ఫెయిర్‌ల ద్వారా సృజనాత్మకత బయటపడుతుందన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిం చిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడం వీటి లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను అటు తల్లిదండ్రులు ఇటు గురువులు ప్రోత్స హించాలన్నారు. సైన్స్ ఫెయిర్‌లో తయారుచేసి ప్రదర్శించిన పలు పరికరాలను వీక్షించారు. ప్రదర్శనలో ఉత్తమ సైన్స్ ప్రాజెక్టులను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రభు కుమార్, పాస్టర్ జోబాబు, కరస్పాండెంట్లు ఉదయ భాస్కర్ రెడ్డి, లోకనాదం, సింహాచలం, శ్రీనివాస్ రావు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అంగన్వాడిసెంటర్లో ఈసీసీఈ మీటింగ్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని న్యూ మంగల్పేట్ అంగన్వాడీ సెంటర్లో ఈసీసీఈ మీటింగ్ అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులతో మంగళవారం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు అంగన్వాడి సూపర్వైజర్ జమున హాజరై మాటాడుతూ.. పిల్లలకు ఏ విధంగా అక్షరాలు గుర్తుపట్టేలా నేర్పించాలో చెప్పారు. నృత్య రూపంలో వివరించారు. విద్యార్థి తల్లిదండ్రులకు వాళ్ల గుర్తుండే విధంగా మీరు కూడా గుర్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విమల, ఆయా అంబికా విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భగ్గుమంటున్న ధరలు



- పండగపూట ప్రజలకు పరేషాన్
- ఆకాశన్నంటుతున్న నిత్యవసర ధరలు
- ధరలను చూసి 'ఉపవాసమే' మేలు అంటున్న ప్రజలు

నవతెలంగాణ-జహీరాబాద్


పండుగపూట ధరలు భగభగమండుతున్నాయి. నిత్యసరవ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దాంతో అలవాటు లేకున్నా ఈ మహాశివరాత్రి ఉపవాసం ఉండటమే మేలు అని ప్రజలు భావిస్తున్నారు. పేద ప్రజలతోపాటు కార్మిక కుటుంబాలపై ఈ ప్రభావం విపరీతంగా ఉన్నది. కొన్నేండ్లుగా వేతన సవరణలు జరగకపోవడం.. నిత్యవసర ధరలు మాత్రం యేటేటా పైపైకి పోతుండడంతో కార్మిక కుటుంబాలు పండుగ పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కనీసం చట్నీలతో అన్నం అయినా తిందాం అనుకుంటే.. బియ్యం రేట్లు కూడా భయపెట్టిస్తున్నాయి.

ప్రభుత్వం గుట్టు చప్పుడు కాకుండా జీఎస్టీలపేర పన్నులు విధించడంతో ఏరోజు ఏ వస్తువు ఏ ధరకు లభిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎంతోమంది ప్రజలు శివరాత్రి పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో ఆనందంగా నిర్వహిస్తారు. ఈ పండుగకు ఉపవాసాలు ఉండి తమ మొక్కులను చెల్లించుకుంటారు. అయితే ప్రస్తుతం నూనె ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ఇంట్లో దీపాన్ని కూడా వెలిగించని పరిస్థితి ఉన్నదని ప్రజలు వాపోతున్నారు.

పెరిగిన ధరలు..

మంచి నూనె ధరలు 15 కిలోలకు రూ.1400 నుచి ఏకండా రూ.2800 వరకు పెరిగిపోయాయి. బియ్యం కిలో రూ.60 తక్కువగా ఎక్కడ లభించడం లేదు. కందిపప్పు కిలో రూ.110, సిరిసంగపప్పు రూ.90, మినప్పప్పు రూ.120కి చేరింది. ఈసారి విరి విగా పండిన చింతపండు కూడా మంచి రకం కిలో రూ.400కు పలుకుతుంది. చక్కెర కిలో రూ. 38 నుంచి రూ.42కు చేరుకుంది. శనగపిండి కిలో రూ.100 పలుకుతుంది. ఈ విధంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజల జీవన విధానంలో ఎన్నోమార్పులు వస్తున్నాయి. తమ జీతాలు పెరగకున్న వస్తువుల ధరలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయని మధ్యతరగతి ప్రజలు లబోదిబోమంటున్నారు.


ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం



ధరల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన వచ్చినా అనంతరం ప్రజలపై గుట్టు చప్పుడు కాకుండా భారలు పడుతున్నాయి.

- దేశెట్టి పాటిల్


ఆకాశన్నంటుతున్న నిత్యవసర ధరలు



వివిధ రంగాల్లో పనిచేస్తున్న కూలీల, ఉద్యోగుల జీతాలు మాత్రం పెంచకుండా నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం పెంచడంతో ఉద్యోగుల బతుకులు దినదినగండంగా మారుతున్నాయి. పండుగల పూటనైనా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించేందుకు ప్రభుత్వాలు కృషిచేయకపోవడం హేయనీయం.

-మహిపాల్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి

వంటిల్లుపై తీవ్ర ప్రభావం



నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో వంటిల్లుపై ప్రభావం పడింది. రూ.500 తీసుకొని సంతకు వెళితే కనీసం సంచినిండా కూరగాయలు కూడా రావడం లేదు.

- గౌరమ్మ, గృహిణి

పంటలకు ధరలు లేవు.. కొనబోతే కొరివి

రైతులు పండించిన కూరగాయలకు మాత్ర ధరం లభించట్లేదు. దాంతో టమాట, ఆలుగడ్డ, మెంతెం కూర, పాలకూరలకు ధరలు లభించకపోవడంతో మార్కెట్లకు తరలించి పారబోసి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే పప్పు దినుసులు మాత్రం విపరీతంగా పెరిగిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.



ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు

నవతెలంగాణ-జహీరాబాద్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అతిథి గృహంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతీయేడు లక్ష మందికి ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ నాయకులు..ఎక్కడ ఉద్యోగాలిచ్చారో చెప్పాలన్నారు. పట్టభద్రుల ముందు మాట్లాడే నైతిక హక్కు లేనందున బీజేపీతో లోపాయికార ఒప్పందంతో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ప్రకటించలేదని ఆరోపించారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ప్రతీ యూత్ కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా వహించి.. తమ తమ గ్రామాల్లోని పట్టభద్రులను పోలింగ్ కేంద్రాల వద్దకు చేర్చి వారితో ఓటు వేయించుకునేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ పాలన చేపట్టిన ఏడాదిలోనే లక్ష ఉద్యోగాలను ఇచ్చిందన్నారు. సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి ఉజ్వల్ రెడ్డిలు మాట్లాడుతూ.. గతంలో కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెరుకు ముత్యంరెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈసారి కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతీ కార్యకర్త సైనికుల పని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నరసింహా రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, హర్షవర్ధన్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, సుభాష్ యాదవ్ ,కరణ్ గౌడ్, ముజంమిల్ ,గోవర్ధన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అత్తర్ గౌరీ, వసీం, మోఇస్ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి సిబ్బందే అండా..


నవతెలంగాణ-పుల్కల్

అనారోగ్యంతో ఇటీవలే మరణించిన ఈఎంటీ నవీన్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర 108 సిబ్బంది అండగా నిలిచారు. మహబూబునగర్, కరీంనగర్, నిజామాబాద్, వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల 108 సిబ్బంది మంగళవారం నవీన్‌కుటుంబాన్ని పరామర్శించి రూ. 50,100 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవీన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ప్రభుత్వం కూడా నవీన్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో పైలెట్లు జగన్, కృష్ణారెడ్డి, దేవాగౌడ్, సాయి అనిల్, గోపాల్ విజయ్ కుమార్, 102 పైలెట్లు ప్రవీణ్, శివ సాయిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మూడో విడత మైక్రో అబ్జర్వర్, ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ (యాదృచ్ఛిక ప్రక్రియ)ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆధ్వర్యంలో జిల్లా అధికారులు మంగళవారం పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 27న జరిగే శాసన మండలి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల పోలింగ్ కోసం సంగారెడ్డి జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. మైక్రో అబ్జర్వర్‌లు, ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతవాతావర ణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబం ధించి జిల్లాలో 25652 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2690 మంది ఉన్నారన్నారు. ఈ మేరకు పట్టభద్రుల నియోజక వర్గానికి 40 పోలింగ్ కేంద్రాలను,



ఉపాధ్యాయ సెగ్మెంట్‌కు 28 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మొత్తం 68 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. 4 రెవిన్యూ డివిజన్లు , 28 రెవెన్యూ మండలాలతో పాటు మున్సిపల్ పట్టణాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్ల సౌలభ్యం కోసం ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు దాదాపు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీఓ, ఒక ఏపీఓ, ఇద్దరు ఓపీఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. 68 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్‌లో ఉంచామన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రంలోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారన్నారు. ఈ మేరకు జహీరాబాద్ ,సంగారెడ్డి ,అందోల్ , నారాయణఖేడ్ డివిజన్ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు చేర్చడం జరుగుతుం దన్నారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమల య్యేలా చర్యలు తీసుకున్నామన్నారు.ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసా గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవె న్యూ)మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా విద్యాశాఖ అధి.కారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్‌ఏవోపరమేష్‌తదితరులు పాల్గొన్నారు.

వీసాండ్ అగ్రిగేట్స్ క్రషర్‌పై చర్యలు తీసుకోవాలి




నవతెలంగాణ-సంగారెడ్డి

కంది మండలం ఏర్దనూరు గ్రామ శివారులో గల 231 సర్వేనెంబర్ లో గల వీసాండ్ అగ్రిగేట్ క్రషర్ యాజమాన్యం ఆక్రమించిన కుంటలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని.. ఆ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇరిగేషన్ డీఈ రాజశేఖర్, మైనింగ్ రాయాలిటీ ఇన్‌స్పెక్టర్ సైదులుకి, కలెక్టర్ కార్యాలయం ఇన్వార్డులో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ.. అసైన్డ్ భూముల్లో క్రషర్లు ఏర్పాటు చేసుకొని యాజమాన్యాలు లాభాలు గడిస్తున్నా యన్నారు. క్రషర్ వల్ల వచ్చే వేస్ట్ మట్టిని, రాళ్లను ఈ చెరువు కుంటల్లో నింపి ప్రజల జీవనంపై దెబ్బకొడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 231 సర్వే నెంబర్‌లో వీసాండ్ అగ్రిగెడ్స్ అనే క్రషర్ యాజమాన్యం కమ్మరికుంట, తూంకుంటలను ఆక్రమించి క్రషర్ వాహనాలు వెళ్లడానికి రోడ్లను సైతం ఏర్పాటు చేసిందన్నారు. ఆ కుంటల్లో ప్రభుత్వం ఇచ్చిన చేపలను పెంచి చేపలు పట్టడానికి వెళ్ళినప్పుడు ఈ క్రషర్ బ్లాస్టింగ్ వల్ల ఎగిరి పడిన రాళ్లతో కాళ్లు, చేతులకు గాయాలై ఆసుపత్రి పాలవుతున్నారన్నారు. బ్లాస్టింగ్‌ల వల్ల వచ్చే పొగ.. పంటలపై పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ క్రషర్ యాజమాన్యాలు లాభాలకు అలవాటు పడి రైతులను, మత్స్యకారుల జీవనంపై దెబ్బతీస్తున్నా సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ క్రషర్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకుని మత్స్యకారులకు, రైతులకు, గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎన్.శ్రీనివాస్, శేఖర్, రత్నయ్య నరసింహులు, ఏసోబు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.1.50 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17,18,19 వార్డులను కలుపుకొని రూ.1.50 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు అన్నారు. మంగళవారం వార్డు పరిధిలో కొనసాగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేపట్టని పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరై పనులు కొనసాగుతున్నాయన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఈ వార్డుల్లోని ప్రజలు, రోడ్డు వెంబడి వెళ్లే వారు మురికి నీరు రోడ్డుపైకి రావడంతో ఎన్నో ఇబ్బందులు పడేవారన్నా రు. కాలనీ ప్రజల ఇబ్బందులను గుర్తించి మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేయించారన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ పనులను త్వరగా పూర్తి చేసి కాలనీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్యాల మధు, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



సెయింట్ ఆన్స్‌లో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని సెయి ంట్ ఆన్స్ పాఠశాలలో మంగళవారం స్టూడెంట్ లీడ్ ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా నోడల్ ఆఫీసర్ అంబాజి హాజరయ్యారు. ముందుగా నోడల్ ఆఫీసర్ అంబాజి, పాఠశాల కరస్పాండెం ట్ కె.అంథోనిరెడ్డి ఉపాధ్యాయ బృందం జ్యోతి ప్రజ్వలన గావించారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అబాకస్ ప్రాముఖ్యతను తెలిపారు. విద్యార్థులు విషయాల వారిగా తయారు చేసిన ప్రాజెక్టులను ముఖ్యఅతిథి, విద్యార్థుల తల్లిదండ్రులు సందర్శించారు.ఈ సందర్భంగా అంబాజీ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో విద్యారంగం అత్యున్నత స్థానం కలిగి ఉందని, విద్యార్థులను తీర్చిదిద్దే శక్తి కేవలం ఉపాధ్యా యులకు మాత్రమే ఉందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కె. అంథోనిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ఎస్ఎల్‌సి విధానం ద్వారా ప్రతి విద్యార్థి దీనిలో పాల్గొని వారిలో గల అంతర్లీన సృజనాత్మకత శక్తులను వెలికి తీయడానికి ఇదొక మంచి సాధనమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు

పరిశ్రమలో అదుపుతప్పిన బైక్.. వ్యక్తి మృతి



(ఫైల్)

నవతెలంగాణ-కొండాపూర్

డ్యూటీ నిమిత్తం బైక్ వెళ్తుండగా.. పరిశ్రమలోకి వెళ్లిన తర్వాత బైక్ అదుపుతప్పి ఓ భవనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లెపల్లి గ్రామ శివారులో గల యుబి పరిశ్రమల్లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మారేపల్లి గ్రామానికి చెందిన ఉత్తరపల్లి రాములు(40) యుబి కంపెనీలో కాంట్రాక్టర్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం యథావిధిగా తన బైక్‌పై కంపెనీలోకి వెళ్తుండగా.. అదుపుతప్పి అతివేగంగా అడ్మిన్ బిల్డింగ్‌కు కిటికీ అదాలకు ఢీకొట్టగా ముఖానికి బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి వీరయ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు హరిశంకర్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుని కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామని పరిశ్రమ యాజమాన్యం హామీ ఇచ్చింది.

పీహెచ్‌సీలకు రూ.4.90 కోట్ల నిధులు మంజూరు

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని నేరడిగుంట గ్రామంలో నూతనంగా నిర్మించనున్న పీహెచ్సి భవనానికి రూ.2.45 కోట్లు.. అలాగే ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామంలో కూడా రూ.2.45 కోట్లతో పీహెచ్‌సీ నిర్మాణానికి నిధులు మంజూ రయ్యాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషతో నిధులు మంజూరయ్యాయని.. దాంతో రెండు గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

వాటర్ ట్యాంక్‌లో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొండాపూర్



(ఫైల్)

తాగునీటి వాటర్ ట్యాంక్‌లో పడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని గుంతపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మల్లెపల్లి రమేష్(40) సోమవారం ఉదయం తాగునీటి ట్యాంకులో నీరు ఎంత మాత్రం నిండాయని పరిశీలించడానికి నిచ్చెన సాయంతో ట్యాంకులోకి దిగుతుండగా.. నిచ్చెన జారిపోయి నీటిలో పడి మృతి చెందాడు. మృతుని భార్య కల్పన ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వర్చువల్ ల్యాబ్, భౌతిక శాస్త్ర బోధనలో నూతన దిశా దర్శనం

- జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్‌లో "సైన్స్ భావనలు-ప్రయోగ అనుభూతి, భౌతిక శాస్త్ర బోధనలో వర్చువల్ ల్యాబ్, సిములేషన్స్" అనే ఒక రోజు కార్యశాలను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. హుస్సేన్ తెలిపారు. ఈ కార్యశాలను ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ స్పాన్సర్ చేయగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మెదక్ భౌతిక శాస్త్ర విభాగం, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలల భౌతిక శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫు టోర్నీలో రామాయంపేట విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-రామాయంపేట

రెండో ఓపెన్ నేషనల్ కుంగ్-ఫు ఎస్‌బీఆర్ కప్ 2025 టోర్నీలో రామాయంపేట షాలిన్ కుంగ్-ఫు విద్యార్థులు ప్రతిభ చాటారు. సోమవారం సంగారెడ్డి వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో బాడర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో పలు విభాగాల్లో పథకాలు సాధించారు. శివకృష్ణ గౌడ్ బ్లాక్ బెల్ట్ ఫైట్ విభాగంలో గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాధించగ, చిలుక సురేష్ ఉత్తమ పోరాతాన్ని ప్రదర్శించి బెస్ట్ ఫైటర్ అవార్డును అందుకున్నాడు. అలాగే, అల్ కలర్ బెల్ట్ ఫైట్ విభాగంలో మాసుల అధ్యశ్రీ గోల్డ్ మెడల్, మాసుల సుహర్షిణి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఇప్పటి వరకు తమ శిక్షణతో విద్యార్థులను ప్రోత్సహించిన మాస్టర్‌లు పి.సందీప్, ఎ.ప్రశాంత్, విజయ్ స్వామిలకు బెస్ట్ ఇన్‌స్ట్రక్టర్ అవార్డులు లభించాయి. విజేతలకు శిక్షకులు సీనియర్ మాస్టర్ శ్రీనివాస్, సీనియర్ మాస్టర్, హైమద్ అభినందనలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు. మరింత మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ఏడుపాయల జాతరను నిర్వహించాలి


- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-పాపన్నపేట

మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్‌లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్ళు, 2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం, ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు, 144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు, 12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధం, చెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశారు పోలీసు బందోబస్తు... జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళ్లు, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హోంగా ర్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

నూతన మజీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలంలోని నాగపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మజీద్ ప్రారంభోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా మంగళవారం పాల్గొన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ అక్బర్ మెదక్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరశురామ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ అక్బర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

765డి రహదారిపై ప్రమాదా స్థలాల గుర్తింపు

నవతెలంగాణ-కౌడిపల్లి

జాతీయ రహదారి 765డి రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల స్థలాలను పోలీసులు గుర్తించారు. మంగళవారం మెదక్ హైదరాబాద్ 765 డి జాతీయ రహదారిపై మెదక్ నుంచి నర్సాపూర్ వరకు జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదాల నివారానికి ధైర్యంగా జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి కౌడిపల్లి, ఎస్సై రంజిత్ రెడ్డి జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా స్థలాలను గుర్తించి ఫిక్సబుల్ బోలార్డ్ స్ప్రింగ్ బోలార్డ్ డార్క్ఐలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏడుపాయల్లో జరిగే జాతర వచ్చే భక్తులు బైక్ లపై వచ్చేవారు హెల్మెట్ ధరించాలని సూచించారు. జాతీయ రహదారిపై నెమ్మదిగా రావాలని సూచించారు.

నూతన ఎస్ఆర్ కన్వెన్షన్‌లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం కన్వెన్షన్ నిర్వాహకులు కట్ట రమాదేవి సంతోష్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణ ఘనంగా నిర్వహించారు. అనంతరం మండపంలో హోమం చుట్టు దంపతులు ఇద్దరు కలసి ప్రదక్షిణలు చేస్తు వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-శివ్వంపేట

శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు మహాపూజలు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి మహాపూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర నామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు హాజరైన భక్తులకు ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను, అమ్మవారి భక్తులు కొడకంచి అశోక్ గౌడ్ దంపతులు పులిహోార ప్రసాదం అందజేశారు. ప్రత్యేక పూజలలో బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల పురుషోత్తం శర్మ, ట్రస్ట్ అధికార సభ్యులు సూర్యకుమార్ గౌడ్, రాజీపేట కిషన్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

అనుమానాస్పదంగా నీటిలో మునిగి వ్యక్తి మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి

అనుమానాస్పదంగా నీటిలో మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి అంగులపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. సోమవారం రాత్రి పొలానికి నీళ్లు పార పెడతానని రాత్రి పది గంటల సమయంలో వెళ్లడం జరిగిందని అతని భార్య మల్లేశ్వరి అన్నారు. ఇంటికి తిరిగి రాకపోవడంతో మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా ఆచూకీ లభించలేదని అన్నారు. గ్రామం నుండి మరికొంతమంది చుట్టుపక్కల వెతికి చెరువు అంచుకు వెళ్లి చూడగా జెసిబి గుంతలో శవమై తేలడం గమనించడం జరిగిందన్నారు. భార్య మల్లేశ్వరి వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై రాజు సంఘటన స్థలానికి చేరుకొని శ వ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు లో నా భర్తను ఎవరో చంపి నీటిలో పడేశారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని నాకు తగు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని ఎస్ఐ రాజు తెలిపారు.

భూమాత పోర్టల్‌ను వెంటనే అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా నాయకులు



నవతెలంగాణ-మెదక్ టౌన్

ధరణి స్థానంలో తీసుకొస్తాం అన్న భూమాత పోర్టల్‌ను వెంటనే అమల్లోకి తీసుకు రావాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భాగయ్య, గౌరీలు డిమాండ్ చేశారు. అనంతరం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో రైతు సంఘం జిల్లా కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల ముందు ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామని చెప్పిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పన్నెండు నెలలు గడుస్తున్నప్పటికి నేటికి భూమాత పోర్టల్ అమలులోకి తీసుకురావడం లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చి, రైతులను మోసం చేసి, ఇబ్బందులు పెట్టి, అవినీతికి పాల్పడిందన్నా రు. రైతులందరికి రైతు భరోసా పూర్తిగా అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. రైతులకు పోడు భూముల సమస్యలను పరిష్కరం కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కావున వెంటనే రైతుల సమస్యలు పరిష్కరించాలని, వెంటనే భూమాత పోర్టల్‌ను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు జిల్లాలో చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోరంకల మల్లేశం, నాయకులు నరేందర్, శ్రీను, లచ్చా గౌడ్, రాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వరి సాగులో మెలకువల గురించి అవగాహన



నవతెలంగాణ-కొల్చారం

వరి సాగులో మెలకువల గురించి సంగుపేట్, తోర్నాల వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు మంగళవారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారితో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని అంసాన్ పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో వరి పంట పొలాలను పరిశీలించారు. ప్రధానంగా యాసంగిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, సాగులో పాటించవలసిన మెలకువల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం సమన్వయకర్త (కో-ఆర్డినేటర్) శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ.. వరి పొలములో అక్కడక్కడ సల్ఫైడ్ దుష్ప్రభావ లక్షణాలు గమనించడం జరిగిందన్నారు. ఈ లక్షణాలు గమనించనట్లయితే పొలములో అడుగు పెట్టిన పుడు బుడగల రూపంలో నీరు మారి, మొక్కను వేర్లతో బయటకి తీసినప్పుడు క్రుళ్ళిన కోడి గుడ్ల వాసన వస్తుందని తెలిపారు. ఈ లక్షణాలకు ముఖ్య కారణం కాంప్లెక్స్ ఎరు వులు ఎక్కువగా వాడటం, వేర్లకు సరిగ్గా నీరు అందక పోవ డం అన్నారు. వీటి నివారణకు నాటు వేసిన పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెడుతు ఉండాలని, జింకు సల్ఫేట్ 2 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే పొలములో అక్కడక్కడ అగ్గి తెగుళ్ళ లక్షణాలు గమనించడం జరిగిందని వాటి నివారణకు ట్రిసైక్లోజోల్ 0.6 గ్రా.లేదా ప్రికాప్సిస్ట్రోబిన్ ం ట్రైసైక్లో జోల్ (గెలీలియో సెన్స) 2 మీ. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ, తోర్నాల శాస్త్రవేత్త డా.శ్రీజయ (మృత్తికా శాస్త్రం), ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, కౌడిపల్లి ఏ.డి.ఏ పుణ్యవతి, వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో ధన రాజకీయాలను ఓడిద్దాం

- టీపీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటరాంరెడ్డి.

నవతెలంగాణ-శివ్వంపేట

27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ధన రాజకీయాలను చిత్తు చిత్తుగా ఓడిద్దామని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాంరెడ్డి అన్నారు. సమాజానికి మార్గనిర్దేశకునిగా, ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన అనుభవం కలిగిన వై.అశోక్ కుమార్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు నమోదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పూర్తి అవగాహన, పరిష్కారం కోసం పోరాడే వ్యక్తి అశోక్ కుమార్‌ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే, ఉపాధ్యాయుల సమస్యల ను పరిష్కరించాలని శాసనమండలిలో గళం వినిపిస్తారన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వై.అశోక్ కుమార్‌కు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాలు, రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయ పత్రిక మాజీ ఎడిటర్ పురుషోత్తమ శర్మ, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి హస్తాల్ పూర్ గ్రామంలో ఎంపియుపిఎస్ పాఠశాల లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు ఒక్కరోజు విద్య బోధన చేశారు. ఒక్కరోజు ఉపాధ్యాయ పాత్ర పోషించిన విద్యార్థు ల్లో డీఈఓగా ఆశ్రిత్, ఎంఈఓగా శ్రీలత, హెచ్ఎం గా రాం చరణ్, వ్యవహరించారు ఉపాధ్యాయులుగా మానస ప్రవళిక అఖిల్ లోకేష్ వ్యవహరించారు. అనంతరం వారి ఉద్దేశించి ఉపాధ్యాయులు మోహన్ రావు మాట్లాడారు ఒక్కరోజు విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలో ఉండి విద్యార్థులను ఎలా మోటివేషన్ చేయాలో మీకు అర్థమైంది అనుకుంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిత, శ్రీకాంత్, ప్రణతి, భాగ్యలక్ష్మి, సౌజన్య పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి చిన్ననాటి మిత్రుల సహకారం

- అండగా నిలిచిన టెన్త్ మిత్రులు.

నవతెలంగాణ-శివ్వంపేట

చిన్ననాటి మిత్రులు తన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి అండగా నిలిచారు. మండలం లోని పెద్దగొట్టి ముక్కుల గ్రామానికి చెందిన కొత్తోల్ల శ్రీకాంత్ ఆకస్మికంగా ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న శ్రీకాంత్ తో చదువుకున్న గోమారం ఉన్నత పాఠశాల 2009-10 టెన్త్ బ్యాచ్‌కు చెందిన మోకాల్ల నవీన్, గేనబోయిన రాజు, లాలోళ్ల నవీన్, కొత్తోల్ల మల్లేష్, అట్నా, మహేష్ కలిసి బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి, తమవంతు సహాయంగా 20వేల ఆర్థిక సాయం అందించి స్నేహితుని కుటుంబానికి కొంత అండగా నిలిచారు.



అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం జప్తి శివునూరు గ్రామానికి చెందిన బోయిన బాల మల్లయ్య (60) తండ్రి వెంకయ్య ఈ నెల 9వ తేదీన నందగోకుల్ గ్రామంలో శుభ కార్యక్రమానికి హాజరయ్యి సాయంత్రం తిరుగు ప్రయాణం అయ్యాడు. మార్గ మధ్యంలో నార్సింగి మండల శివారులోని సరోజినీ నగర్ వద్ద జాతీయ రహదారి చేరుకోగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు ను డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ బాల మల్లయ్య ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీ కొట్టాడు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు. మల్లయ్య మరణించిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే, మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మంగళ వారం మృతదేహానికి నివాళులు అర్పించి, అంతిమ యాత్రలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలి

- ఐసీడీఎస్ డిడబ్ల్యూ ఓ హైమావతి



నవతెలంగాణ-నర్సాపూర్

అంగన్వాడి టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని డీడబ్ల్యూఓ హైమావతి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నర్సాపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆట, పాటల ప్రీ స్కూల్ విద్యా బోధన చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. టీచర్లు ప్రతిరోజు ఆన్లైన్ సమస్యలు ఉంటే సూపర్వైజర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ప్రాజెక్టు సిడిపిఓ ఏమా భార్గవి, ఆయా మండలాల సూపర్వైజర్లు ఉన్నారు.

పై చదువుల కోసం స్కాలర్‌షిప్‌లు ఉపయోగపడతాయి

- బాలికల విద్య కోసం స్కాలర్ షిప్ అందజేసిన మలబార్ గోల్డ్ ట్రస్ట్
- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి మాధవి



నవతెలంగాణ-నర్సాపూర్

మలబార్ గోల్డ్ ట్రస్ట్ అందించే స్కాలర్ షిప్‌లు విద్యార్థినిలు పై చదువులు చదువుకోడానికి ఎంతో ఉపయోగపడతాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు కుకుట్ పల్ల మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 మంది విద్యార్థినిలకు ఒక్కొక్కరికి 8 వేల చొప్పున స్కాలర్ షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాధవి మాట్లాడుతూ.. సమాజంలో యువతలకు ఉన్న అడ్డంకులను తొలగించడానికి కట్టుబడి ఉన్న మలబార్ గోల్డ్ ముందుకు రావడం ఎంతో అభినందనీ యమన్నారు. విద్యా అవకాశాలను మెరుగుపరుచుకునే తమ ఆకాంక్షలను నెరవేర్చుకుంటూ సమాజానికి ఉపయో గపడాలని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేష చారి అధ్యాపకు బృందంతో పాటు ప్రణీత్, మలబార్ గోల్డ్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్

- తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్‌లో ఉన్న లలితా కన్యకా పరమేశ్వరి ఆలయంలో మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసన్న ఆంజనేయ ఆలయంలో నిర్వహించిన 23వ ఆలయ వార్షికోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్, జూనియర్ అసిస్టెంట్ అండ్ టౌన్ ప్లానింగ్ అధికారి దుర్గయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు, మున్సిపల్ అధికారులు, నాయకులు జనార్దన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలి

- సీనియర్ నాయకులు నవీన్ గుప్త



నవతెలంగాణ-శివ్వంపేట

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టభద్రులు అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సూచనలతో మండల కేంద్రమైన శివ్వంపేటలో మంగళవారం పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ గుప్త మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేనన్ని ప్రభుత్వ ఉద్యోగాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 13 నెలలలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన విషయాన్నీ ఓటర్లకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించడం జరుగుతుందని అన్నారు. నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి " పెద్దల సభకు " పంపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వారాల గణేష్, వంజరి గౌరీశంకర్, కములయ్యగారి వెంకటేష్, ఇసారపు రాజు దేవనబోయిన కృష్ణ, ఆచారి, పాల్గొన్నారు.

పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలి

- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయిలు

నవతెలంగాణ-టేక్మాల్

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపును తీసుకురావాలని తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సాయిలు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో అనేక బహుమతులు ప్రథమ ద్వితీయ తృతీ య స్థాయి బహుమతులను సాధించి టేక్మాల్ పాఠశాల కీర్తి ప్రతిష్టలను రాష్ట్రస్థాయికి తీసుకు వచ్చారని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గుర్తింపును తీసుకురావాలని, చెప్పారు. అంతకుముందు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు 30 రూపకమైనటువంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ప్రతిభను కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేసి అభినందనలు తెలియపరచుకున్నారు.



ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ప్రభుత్వం

- విద్యావంతుడైన నరేందర్ రెడ్డిని గెలిపించాలి
- ఏఐసీసీ కార్యదర్శి విష్ణు నాదన్

నవతెలంగాణ-నర్సాపూర్

ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తూ వస్తుందని ఏఐసీసీ కార్యదర్శి విష్ణు నాదన్ అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 56 వేల ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ బలపరిచిన విద్యావంతుడైన నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవర కద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, నాయకులు కరుణాకర్ రెడ్డి, మల్లేశం, వెంకట్ రెడ్డి, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.



సంపూర్ణ ఆరోగ్యానికి యోగా దోహదం



- ఆయుర్వేదిక్ వైద్యురాలు డాక్టర్ రజిని

నవతెలంగాణ-కొండపాక

మానసిక శారీరక ఆరోగ్యానికి యోగ సాధన ఎంతో దోహదపడుతుందని ఆయుర్వేదిక్ వైదురాలు డాక్టర్ రజిని అన్నారు. మంగళవారం కొండపాక డిస్పెన్సరీ షెడ్‌లో యోగా శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం యోగా తరగతులు అన్ని వయసుల వారికి ఉచితంగా నిర్వహిస్తున్నట్టు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రతిరోజు యోగా సాధనం అవసరమన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా రక్తపోటు, మధుమేహం, శ్వాస కోశ, హృదయ సంబంధిత వ్యాధులు, జీర్ణ కోశ సమస్యలు, స్త్రీల సమస్యలు, వెన్నుముక సమస్యలు, మోకాళ్ళ నొప్పులు లాంటి అనేక రకాల వ్యాధులను ముందుగానే అరికట్టవచ్చన్నారు. యోగాసనాలతో రక్తప్రసరణ, ఎముకలు, కండరాలు, నరాలు, ఊపిరితిత్తులు దృఢంగా తయారవుతాయన్నారు. అన్ని వయసుల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


పట్టణంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం-2025



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని కోమటి చేరువు వద్ద లీడ్ బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ-2025 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంను సిద్దిపేట పట్టణ (స్థానిక) లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ బి. హరిబాబు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం కూడా ' మహిళల అభివృద్ధి ' అనే శీర్షికతో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం-2025ను నిర్వహించామన్నారు. ఈ వారోత్సవారోత్సవం-2025ను పురస్కరించుకుని దానిలో భాగంగా 2కే రన్ కార్యక్రమంను మంగళవారం ఉదయం 6 గంటలకు నుంచి 7 గంటల వరకు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో యూబీఐ రీజనల్ హెడ్ వికాస్, రీజినల్ సెక్రటరీ శ్రీనివాస్, వివిధ బ్యాంకుల స్థానిక బ్రాంచీల సిబ్బంది, యూబీఐ ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

బాలల సంరక్షణపై అవగాహన



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని హనుమాన్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో బాలల రక్షణ, సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి రేష్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు చైల్డ్ రైట్స్ గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, సెల్ఫ్ అవేర్నెస్, బాల కార్మికుల గురించి, చైల్డ్ మ్యారేజ్ అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సిబ్బంది బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ.. జీరో 0 నుంచి 18 ఏండ్లు గల బాల బాలికల రక్షణ, సంరక్షణ కోసం చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తుం దన్నారు. బాలలకు ఏ సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాజీ మంత్రికి ఆహ్వాన పత్రిక



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

త్రిశక్తి దేవాలయాల విగ్రహ ప్రతిష్ఠకు హాజరుకావాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుకి ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. మంగళవారం హైదరా బాద్‌లో హరీశ్ రావుని ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ కులస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజ్ఞాపూర్‌లో జరిగే మహంకాళి, పెద్దమ్మ, నల్ల పోచమ్మ విగ్రహ లా ప్రతిష్టకు రావలసిందిగా కోరారు. వచ్చే నేల 3న త్రిశక్తి దేవాలయం పూజలు ప్రారంభమవుతాయన్నారు. వారి ఆహ్వానం స్వీకరించిన మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరవుతానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి కదుల్ల ఎల్లేషం, ముదిరాజ్ కోశాధికారి శ్రీరామ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-మిరుదొడ్డి

అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మిరుదొడ్డి విద్యార్థులు సత్తా చాటారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బూరా ని శ్రీకాంత్ అన్నారు. విషన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్లోని సరూర్ నగర్ ఎల్బీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మిరుదొడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. వీటిలో హర్షిత, అక్షయ, శ్రేష్ఠ, రేవతి, సమీరా, సుస్మిత, శ్రీజలు సుమారు 4, 5 దేశాలకు చెందిన 2000 మంది పాల్గొనగా మిరుదొడ్డి విద్యార్థులు 5 గోల్డ్ మెడల్స్ , 3 సిల్వర్ మెడల్స్ ,1 బ్రౌన్జ్ సాధించారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థులను, శిక్షణ అందించిన మాస్టర్ బూరని శ్రీకాంత్ ను మిరుదొడ్డి మోడల్ స్కూల్ అర్చన ప్రియదర్శిని, పి.టి దేవరాజు పాఠశాల సిబ్బంది అభినందించగా విద్యార్థుల తల్లిదండ్రులు మాస్టర్ బూరని శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే చర్యలు తప్పవు




-23మందికి రూ. 16వేల600లు జరిమాన
-గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. మంగళవారం మద్యం తాగి వాహనాలు నడిపిన 23మందికి జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం తాగి వాహనాలు నడిపిన 23 మందికి,రూ.16 వేల600 వేలుజరిమాన విధించామన్నారు. 23మంది వ్యక్తులు మద్యం తాగి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్ తో నిర్దారణ చేశామన్నారు. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 23మందికి రూ.16వేల 600 జరిమాన విధించారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ స్లిప్పుల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యా దవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోర్డినేటర్ గా వచ్చిన సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్, జిల్లా ప్రధానకార్యదర్శి షాబోద్దీన్ కలిసి పట్టభద్రుల ఓటర్ లిస్టులు 25 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రులు 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు ఓటు హక్కు కలిగి వున్నా ప్రతి పట్టభద్రులు తప్పకుండ ఓటు వేయాలని కోరారు. ఓటు వేసే ముందు ఓటర్లకు ఏమన్నా సందేహాలు ఉంటే పోలింగ్ స్టేషన్ వద్ద అందుబాటులో వున్నా మా కార్యకర్తలను సంప్రదించలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందబోయిన పర్శరాం, రాజేష్, ప్రశాంత్, భూపతి రెడ్డి, వెంకట్, ప్రశాంత్, అజయ్, చందు, రాజు, స్వామి, రాములు పాల్గొన్నారు.

మిత్రునికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన పురోహితులు రామాచారి తల్లి గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తన స్నేహ బృందం (ఎస్ఎస్సీ బ్యాచ్) 2003-2004కు సంబంధించిన మిత్రులందరూ కలసి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. తోటి మిత్రులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు కలిసి ఈ రకంగా కుటుంబానికి భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి పెంటయ్య, రాగీరు రాజ్ కుమార్, ఇరుకుల్ల రంజిత్, తోట రాధాకృష్ణ, సిరికొండ కృష్ణమాచారి, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో రాంసాగర్ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ-రాయపోల్

గత కొంతకాలంగా రాంసాగర్ ఫీల్డ్ అసిస్టెంట్ రామొల్ల శ్రీనివాస్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. పేద కుటుంబం కావడంతో ఆ మహమ్మారి క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా నిర్మూలించలేకపోయాడు. ఇటీవల ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో సోమవారం సాయంత్రం శ్రీనివాస్ మృతి చెందాడు. డబ్బులు లేక గ్రామస్తులు చందాలు వసూ లు చేసి అంతక్రియలు మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవో బాలయ్య కార్యాలయ సిబ్బందితో రూ.15 వేలు , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగళ్ళ రవి మండల కమిటీతో కలిసి రూ.8 వేలు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామ ర్శించి ఆర్థిక సాయం అందజేశారు. శ్రీనివాస్‌కు భార్య సుజాత కూతురు శ్రీవల్లిక, కుమారుడు నిశాంత్ ఉన్నారు. మానవతా దృక్పథంతో ఈ పిల్లలకు ఇంకా ఏవరైనా సహాయం చేయాలనుకునే దాతలు 8019767411 నెంబ ర్‌కు ఫోన్ పే కానీ గూగుల్ పే కానీ స్వయంగానైనా సహా యం చేయగలరని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో రాములు, టిఏ రవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, ఎమ్మార్పీఎస్ నాయకులునర్సింలు, తదిత రులు పాల్గొన్నారు.



హాస్టల్లో నాణ్యమైన భోజనం వడ్డించాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-నంగునూరు

హాస్టల్లో నాణ్యమైన సరుకులతోనే ఆహారం వండి, వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఎం. మనో చౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో గల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 93 మంది విద్యార్థులు గల ఈ హాస్టల్లోని డార్మెటరీలలో విద్యార్థులు పడుకునేందుకు ఉపయోగిస్తున్న బెడ్‌లను, పరుపులను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగదిని, స్టోర్ రూమ్ పరిశీలించి పప్పులు, బియ్యం ఇతర వంట సరుకులను పరిశీలించారు. అన్ని నాణ్యతగా ఉన్నాయా.. ఎప్పుడైనా వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్ తక్కువ క్వాలిటివి పంపిస్తే వెంటనే వాపస్ చేసి వివరాలను అధికారులకు అందించాలని హాస్టల్ సంక్షేమ అధికారి గణేశ్‌ను ఆదేశించారు. అలాగే పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా తినేలా పరిరక్షించాలని అన్నారు. హాస్టల్ భవనం పైకప్పు అక్కడక్కడ పెచ్చులూడడం గమనించి వర్షాకాలంలో వాటర్ లీకేజీ కాకుండా మరమత్తులు చేసేందుకు సంబంధిత ఇంజినీర్‌చే ఎస్టిమేట్ చేసి పంపాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి హమీద్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నంగునూరు తహసీల్దార్ సరిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్ దేశానికే రోల్ మోడల్..

- 10 ఏళ్లలో ఇవ్వని ఉద్యోగాలు ఏడాదిలో ఇచ్చాం
- ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ విష్ణునాథ్



నవతెలంగాణ-దుబ్బాక

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇవ్వని ఉద్యోగాలు కాంగ్రెస్ సర్కార్ వచ్చిన ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాల్ని భర్తీ చేశామని.. తమ సర్కార్ దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ విష్ణునాథ్ తెలిపారు.రూ.30 వేల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించమని, తమ సర్కార్ ఇచ్చిన గ్యారంటీలను 90 శాతం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వీ.నరేందర్ రెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన సమావేశానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ దొమ్మటి సంబయ్యమల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ విష్ణునాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మంచి పాలన విద్యావంతులతోనే సాధ్యమని, విద్యావంతుడు, కాంగ్రెస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దుబ్బాక నియోజకవర్గంలోని 6200 మంది పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు. వారివెంటకూడవెల్లి చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి,కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి,మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు కొంగర రవి,తదితరులు పాల్గొన్నారు.

నానో ఎరువులు ఎంతో మేలు



నవతెలంగాణ-సిద్దిపేట

భూసారాన్ని కాపాడ డంతోపా టు లాభదాయకమైన పంట అందిం చడంలో నానో యూరియా, నానో డీఏపీ సమర్థ వంతంగా పనిచేస్తున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఇఫ్కో ప్రతినిధి కృపా శేఖర్‌లు తెలిపారు. యూరియా గుళి కలు పొలంలో చల్లడం ద్వారా వృథా ఎక్కువగా ఉంటుందని, ద్ర వ రూపంలో ఉన్న నానో యూరి యా పిచికారి చేయడం ద్వారా పూర్తిగా పంటకు అందు తుందని తెలిపారు. ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్స్ కో-ఆపరేటివ్ సంస్థ ఆధ్వర్యంలో నానో ఎరువుల వినియోగంపై సిద్దిపేట జిల్లా కేంద్రంలో రైతు సంఘాలకు, పీఏసీఎస్ సభ్యులకు, డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నకోడూరు మండలం చౌడారం గ్రామాన్ని నానో విలేజ్ గా ఎంపిక చేసి, పూర్తి రసాయన రహిత వ్యవసాయం కొనసాగిస్తు న్నామన్నారు. సాధారణ యూరియా వాడడం ద్వారా వచ్చే పంట దిగుబడి కంటే నానో ద్రవణ యూరియా పంట ద్వారా వచ్చే దిగుబడి ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ ఎరువుల వాడకం ద్వారా పంట దిగుబడి పెరగడంతో పాటు భూ పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని, రైతులందరూ ఇఫ్కో నానో ఎరువులను వాడాలని సూచించారు. పిచికారి కోసం అన్ని సొసైటీలలో డ్రోన్ స్ప్రేయర్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్, ఇఫ్కో ప్రతినిధులు చంద్రబాబు నాయుడు, మల్లారెడ్డి, కృష్ణ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీని విజయవంతం చేయండి

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరి



నవతెలంగాణ-జగదేవపూర్

ఉపాధిహామీ పథకం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ పథకం అమలుపై సామాజిక తనిఖీ సిబ్బంది సమన్వయంతో ఉండి మండలములో సాజిక తనిఖీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలనీ జగదేవపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధి ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన 29 గ్రామ పంచాయతీల్లో 1.91కోట్ల పనులపై గ్రామాల్లో దాదాపు వారం రోజుల పాటు సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీ నిర్వహిస్తారని, వారికి ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అందుబాటు లో ఉండి వారు అడిగిన రికార్డులను, సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి ఖాజమొహినొద్దిన్,ఎస్ ఆర్ పి. స్వామి, డి ఆర్ పిలు శిరీష , మమత, రాజు,అనిల్, ఎపివో శైలజ, ఈసీ సుధాకర్, వివిధ గ్రమాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,
- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపొందడం ఖాయ మని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సిద్దిపేటలో కరీంనగర్‌కు వెళ్తున్న మహేష్ కుమార్ గౌడ్ ఎల్లమ్మ దేవాలయంలో రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. తొలిసారిగా సిద్దిపేటకు మహేష్ కుమార్ రావడంతో సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజలు హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుమార్ గౌడ్ మా ట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం వల్లే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బీజే పీ ఏం చేసిందని ఓట్లు అడుగు తున్నారన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని అన్నారు. అందరూ పట్టభద్రులు ఆలోచిం చి తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని అన్నారు. నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

వాగులో పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మర్కుక్

ప్రమాద వశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నర్సన్నపేట శివారులో మంగళవారం చోటుచేసుకుంది. మర్కుక్ ఎస్ఐ దామోదర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబా దులోని ఈసీఐఎల్‌కు చెందిన బోంత అంజయ్య (40) విద్యుత్ స్తంబాలకు గుంతలు తీయడానికి కూలీ పనికి వచ్చాడు. ఈ క్రమంలో నర్సన్నపేట శివారులోని కూడవెళ్లి వాగు వద్ద కాల కృత్యాలు తీసుకొనే సమయంలో ప్రమాద వశాత్తు వాగులో పడి పోయాడు. ఇది గమనించిన తోటి కూలీలు మర్కుక్ పోలీసులకు సమాచారం అందజేశారు. మర్కుక్ ఎస్ఐ దామోదర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్థుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టి మృత దేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిడి భార్య మూడు సంవత్సరాల క్రితం మృతి చెందగా కూతురు, కుమారుడు ఇద్దరూ అంజయ్య మృతితో అనాథలైయ్యారు.

సీఎస్‌వీ 41 జొన్నతో రైతుకు లాభాలే



నవతెలంగాణ-అక్కన్నపేట

సీఎస్‌వీ 41 రకం జొన్న సాగు చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు జె.విజయ్, పల్లవి అన్నారు. మంగళవారం అక్కన్నపేట మండల పరిధిలోని పంతులు తండా గ్రామంలో రైతు కరెంటోతూ కిషన్ పొలంలో సాగుచేసిన జొన్నను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ రకం జొన్న సాగు చేయడం వల్ల నీళ్ల కూడా తక్కువగా అవసరం అవుతాయని, కేవలం రెండు నుంచి మూడు తడులతో జొన్న సాగు పూర్తయిపోతుందని తెలియజేశారు. అంతేకాకుండా ఈ జొన్నలు నాణ్యతగా ఉంటాయని, ఎకరానికి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిని తస్లీమా సుల్తానా, ఏఈఓ విజయ్, గ్రామ రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి









నవతెలంగాణ-గజ్వేల్

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలన సాధ్యపడుతుందని, అలాగే ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విద్యావేత్త నరేందర్ రెడ్డి తన విద్యాసంస్థల ద్వారా వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దగా, ఆయనను గెలిపిస్తే పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో పాటు, ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి మార్గం సుగగమవుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నిర్ణయం మేరకు పార్టీ శ్రేణులు ఐక్యంగా నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాయిని యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి గోపాల్ రావు, నేతలు మద్దూరి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించాలని గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ యువజన మాజీ అధ్యక్షులు తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పార భాను ప్రకాష్ రావు అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు. నరేందర్ రెడ్డికి పట్టభద్రులందరూ వారి 2వ నెంబర్ పైన వారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చట్లపల్లి మాజీ ఎంపిటిసి స్రవంతి నర్సింలు, మందాపూర్ గ్రామ మాజి సర్పంచ్ బిక్షపతి, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ దాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజు, శ్రీకొండపోచమ్మ డైరెక్టర్ కోట ఆశయ్య, పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్నకోడూరు

పట్టభద్రులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత వేసి భారీ మెజారిటీతో ఎన్నుకోవాలని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ అభ్యర్థించారు. మంగళవారం మండల పరిధిలోని చెర్లంకిరెడ్డి పల్లి గ్రామంలో అజ్జు యాదవ్ పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీసీ సెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దుగ్యాని వెంకటేశం,మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతల రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగిల్లపూర్ గ్రామంలో మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు పట్టభద్రులను క్షేత్రస్థాయిలో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎన్నుకోవాలని ఓట్లు అభ్యర్థించారు.ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ,నాయకులు ఒగ్గు దామోదర్,వైస్ చైర్మన్ చిలువేరూ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రల రాజు, బైర సంతోష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని అంతకపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కాశ బోయిన రవి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ద్వారా ఎంతోమందికి విద్యను అందించిన వ్యక్తి నరేందర్ రెడ్డి అని తెలియజేశారు.. ఆయన గెలిస్తే నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అనా న్నరు. తప్పకుండా మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

ఉమా మహేశ్వర స్వామి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు

- నేటి నుండి ప్రారంభమైన ఉత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం. కాకతీయ నిర్మాణ శైలిలో నిర్మితమై సుమారు 500సం,,లకు పూర్వమే నిర్మా ణమైన అంగడికిష్టాపురం గ్రామంలో కొలువు దీరినలయకా రుడు, భక్త సులభుడు అయిన శ్రీ ఉమామ హేశ్వర స్వామి వారి పంచాహ్నిక బ్రహ్మోత్సవములు స్వస్తిశ్రీ క్రోధి నామ త్రయోదశి బుధవారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరిం చుకుని 26న మొదలు కొని ఫాల్గుణి శుద్ధ విదియ మంగళ వారం 02మార్చి వరకు బ్రహ్మోత్సవములు 5 రోజుల పాటు అత్యంత వైభవంగా నిరతవహింబడునని అంగడికిష్ట పూర్ ఉమామహేశ్వరర ఆలయ చైర్మెన్ బల్లి శ్రీనివాస్ గుప్తా, పురోహితులు, ఆలయ ధర్మ కర్త గుండంభట్ల వెంకట నర్సింహా శర్మ, నిర్వాహకులు తెలిపారు. 26న బుధవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, మృత్సంగ్రహణము, అఖండ దీప స్థాపన, మాతృకాపూజ, దేవతాహ్వానము, బ్రహ్మాది కళశస్థాపన, సామూహిక రుద్రాభిషేకములు, నందివాహన సేవ, హారతి, తీర్థ ప్రసాద వితరణ అనంతరం సమయాను కూలంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 27వ తేది గురువారము ప్రాత:కాల అభిషేకము, మాతృకాపూజ, నాంది, బ్రహ్మాది కళశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్ర హవనములు, ప్రదోషకాల పూజ, సాయం ఔపాసనము , నందివాహన సేవ, హారతి, తీర్థ ప్రసాద వితరణ. 28న శుక్రవారం ప్రాత:కాల పూజ, అభిషేకము, రుద్రహెూమము, మూల మంత్ర హెూమములు, ధ్వజారోహణము, గరుడ ప్రసాద వితరణ, నందివాహన సేవ, యెదుర్కోళ్ళు, ఉ॥11.30 గం. లకు శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవము. అనంతరం బలిహరణము, భేరిపూజ, గజవాహన సేవ, రాత్రికి వీరముష్టి వారిచే ప్రభలు తీయుట, పుల్లూరు నాగ రాజు తీగుల్ అయ్యవారిచే అగ్నిగుండ ప్రవేశము. 1వ,తేదిన శనివారం ప్రాత్తకాల పూజ, అభిషేకము, మూలమంత్ర హెూమము బలిహరణము, హవనము, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతము , ప్రదోషకాల పూజ, సాయం ఔపాసనము, బలిహరణము, హారతి, తీర్థ ప్రసాద వితరణ రాత్రికి రథోత్సవము. 2వ తేదిన ఆదివారం ఉ: ప్రాత:కాల పూజ, జయాది హెూమాలు, చక్రతీర్థం దోపోత్సవము, బలిహరణము, క్షేత్రబలి, ఉ॥ 11.00 గం.లకు మహా పూర్ణాహుతి, అవబృద ము, మహాదాశీర్వచనము, ఋత్విక్ సన్మానము, శ్రేయ్యసం పాదనము, రాత్రికి ఏకాంత సేవ సమయానుకూలంగా ఆధ్యాత్మిక, ధార్మిక సేవా కార్యక్రమములు జరుగును.పై కార్యక్రమములో భక్తులందరూ పాల్గొని తను, ధన, వస్తు రూపేన సహకరించి స్వామి వారి కృపకు పాత్రులై తరించగలరని నిర్వహకులు కోరారు.

బ్రహ్మోత్సవాలకు అని ఏర్పాటు పూర్తి.

నేటి నుంచి జరిగే ఉమా మహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాం.ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

ఆలయ కమిటీ చైర్మెన్ బల్లి శ్రీనివాస్ గుప్తా

500సం॥లకు పూర్వమే నిర్మితమైంది

ఉమామహేశ్వర ఆలయం సుమారు 500సం॥లకు పూర్వమే కాకతీయుల నిర్మాణ శైలిలో నిర్మితమైంది. ఆలయంలో శైవాఘమ పద్దతిలో పాంచాహ్నిక బ్రహోత్సవాలు నిర్వహిస్తాం. నిత్య పూజల కోసం పూర్వమే జగిరిదారులు 25 ఎకరాల భూమి ఆలయానికి ఇచ్చారు.

పురోహితులు,ఆలయధర్మకర్త గుండంభట్ల వెంకట నర్సింహా శర్మ

ప్రభుత్వ కళాశాలలో ఆకట్టుకున్న వార్షికోత్సవ వేడుకలు

-హాజరైన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వార్షికోత్సవ వేడుకలను విద్యార్థులు, అధ్యాపకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఇంటర్మీడియట్ దశ అత్యంత కీలకమైనదని, ఆ దిశగా గమ్యాన్ని ఏర్పరచుకొని సాధించాలని కోరారు. అలాగే విద్యార్థుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యాదగిరి, రాజమౌళి, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రజిత, నీరజ, సీతారామయ్య, నరేష్, వెంకటరెడ్డి, అశోక్,పాల్గొన్నారు.

ప్రచార వ్యూహాలపై ప్రత్యేక సమావేశం

-టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రితో ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలోని హెూటల్ యందు మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్,మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార వ్యూహాలపై సమావేశం నిర్వహించినట్టు ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులందరూ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా ప్రచారం నిర్వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు,మంత్రి సూచించినట్టు పులి క్రిష్ణ తెలిపారు.

టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రికి ఘన స్వాగతం

నవతెలంగాణ-చిన్నకోడూరు



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా కరీంనగర్ యందు ఎన్నికల ప్రచారానికి బయలుదేరిన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మండల పరిధిలోని చెర్లంకిరెడ్డి గ్రామ స్టేజ్ వద్ద నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్, జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్ మంగళవారం ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రిని శాలువ కప్పి సన్మానం చేశారు.గ్రామ కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు.

దూడపై హైనా దాడి

నవతెలంగాణ-మద్దూరు



బర్రెదూడపై హైనా దాడి చేయడంతో దుడ్డే మృత్యువాత చెందిన సంఘటన మండలంలోని వంగపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చల్ల ఏసు రెడ్డికి చెందిన దుడ్డేను తన వ్యవసాయ భాగవత కట్టేసి ఇంటికి వచ్చి ఉదయం తిరిగి వెళ్లి చూసేసరికి దుడ్డే మృత్యువాత పడి ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వరుసగా మూగజీవాలపై హైనా దాడులు జరుగుతుంటే ఫారెస్ట్ అధికారులు నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరిస్తున్నారని, హైనాను పట్టుకోవడంలో పూర్తిగా విఫలమైనట్లు గ్రామస్తులు తెలిపారు

విశ్వతేజ కళాశాలలో విద్యార్థుల సందడి

నవతెలంగాణ-గజ్వేల్



స్థానిక విశ్వతేజ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఆద్యాంతం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. ప్రథమ సంవత్సర విద్యార్థులు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.రాబోయే వార్షిక పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.సమయాన్ని వృధా చేయకుండా అన్ని సబ్జెక్టులలో జిల్లా,రాష్ట్ర స్థాయిలో మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు

రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని లేదు

-ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్

నవతెలంగాణ-సిద్దిపేట



సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలని లేదని, నిన్నటి ప్రచార సభలో ఆయన మాటలతో అర్థమైందని ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ ఆరోపించారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికలలో సీఎం అభ్యర్థులను రేవంత్ రెడ్డి ఓడించేందుకు కుట్ర పన్నారని, రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి పదవి గండం ఉందని, రాష్ట్ర ఇన్చార్జి లను మెయింటేన్ చేయడం కష్టంగా ఆయనకు ఉందని అన్నారు. నేను కామన్ మ్యాన్‌ని ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో తమను గెలిపించి, కార్పొరేట్ శక్తులను ఓడించాలని ఆయన కోరారు.

పుస్తెమెట్టెల పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత వారి సంయుక్త ఆధ్వర్యంలో గట్టు విట్టల్ శోభారాణిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి ఆర్థిక సాయంతో పూర్ణిమ వివాహానికి పుస్తె, మట్టెలు, చీర, గాజులు అందించినట్లు పూర్వ అధ్యక్షుడు చిలువేరి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్టీలు మురంశెట్టి కుమార్, చిగుళ్లపల్లి మంజుల, చిగుళ్లపల్లి సత్యనారాయణ, ధన లక్ష్మి, బెజగాం రూపా, గ్రీటింగ్స్ చైర్మెన్ మర్యాల వీరేశం, అయిత బాలరాజేశం, గీత, సందీప్, బావిక, సంకీర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కేంద్రంగా మర్పడగ క్షేత్రం

నవతెలంగాణ-కొండపాక



భక్తి భావం పెంపొందించడంతోపాటు ఆధ్యాత్మిక కేంద్రంగా మర్పడగ క్షేత్రం విరాజిల్లుతుందని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొండపాక మండలం మర్పడగ విజయదుర్గ సమేత క్షేత్రంలో కృష్ణంవందే జగద్గురుమ్, రామం భజే శ్యామలం సంస్థల ఆధ్వర్యంలో విబుధ సంసర్గ మర్పడగ విజయదుర్గ అనే పుస్తకాన్ని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రుత్ కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకల భక్తుల మనోభీష్టాన్ని నెరవేర్చే విజయదుర్గ మాతను భక్తిశ్రద్ధలతో కొలిచే అవకాశం దొరకడం ఈ ప్రాంత వాసులు అదృష్టమన్నారు. ఎంతోమంది భక్తుల కోరికలు తీరుస్తున్న ఈ క్షేత్రం రోజురోజు విరాజిల్లుతుందన్నారు. తెలుగు పండితుల కోసం క్షేత్ర నిర్వాహకుల డాక్టర్ చెప్పెల హరినాథ శర్మ సూచనలతో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని విద్యాశాఖ పక్షాన త్వరలో నిర్వహిస్తామన్నారు. ఏ వ్యాధులు లేని బంధమే ఆత్మీయ బంధం అని క్షేత్ర నిర్వాహకులు హరినాథ శర్మ అన్నారు. కార్యక్రమంలో సంగీతం నరసింహారావు మంచినీళ్ల సరస్వతి, ఉండ్రాళ్ళ రాజేశం ఉపాధ్యాయులు కవులు పుస్తక రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, డిఈఓను ఘనంగా సత్కరించారు.

పన్నులు వసులు చేయాలి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్నులు, నల్ల బిల్లులు వెంటనే వసూలు చేయాలని కమిషనర్ గోల్కొండ నరసయ్య సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2024-25 ఇంటి పన్నును, నల్ల బిల్లులు ట్రేడ్ లైసెన్సు ప్రజలు చెల్లించాలని ఆయన కోరారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని అన్నారు.

కనబడుటలేదు



సిద్దిపేట అర్బన్ మండంలోని పొన్నాల గ్రామానికి చెందిన ఎడ్డు మల్లయ్య అలియాస్ ఎడ్డు చిన్న మల్లయ్య (94), తండ్రి ఎడ్డు నర్సయ్య 2014 నవంబర్ నుంచి కనబడుటలేదు. ఎవరికైనా తెలుస్తే అతని కొడుకు ఎడ్డు రాజుకి 9030185182 కాల్ చేయగలరు.

నీడ, నీరు లేదు.. పలుగుపార లేవు





- మండలంలోని ఉపాధి కూలీల కష్టాలు

మండలంలో ఫిబ్రవరి దాటక ముందే అప్పుడే వేసవి కాలం మొదలైనట్లుగా ఎండలు మండుతన్నాయి. ప్రతి రోజు ఉద యం పది దాట ముందే ఈ ఎండలు 33 డిగ్రీలు, వేడిగాలులు వీస్తున్నాయి. ఈ ఎండలో కూడా ఉపాధి కూలీల కష్టాలు అంత ఇంత కాదు. రెక్కాడితే కానీ డొక్కా నిండని ఉపాధి కూలీలు అవేవీ లెక్కచేయకుండా పనులకు వెళుతున్నారు. అక్కడకు వెళ్లిన తరువాత నిలబడనికి నీడ, తాగటానిక నీరు, పని చేయటానిక పారపలుగు లేని పరిస్థితి, ఇలా ఎలాంటి సౌకర్యలు లేక ఇబ్బందలు పడుతు న్నారని, ఈ ఇబ్బందులను ఎవ్వరికి చెప్పుకొవాలో తెలియన అయోమ మయ స్థిలో ఉన్న ఉపాధి కూలీల పరిస్థితి గురించి కథనం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న చోటికి మంగళవారం నవతెలంగాణ గజ్వేల్ విలేకరి అక్కడికి చేరుకొని వారి కష్టాలను ఆరా తీశారు. విలేకరుతో కూలీలు మాట్లాడుతూ.. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ఉపాధి కూలి పనులు చేస్తున్నాం. ఇక్కడ తాగేందుకు నీరు లేదు. తాగేందుకు నీరు ఇంటి నుండే తెచ్చుకుంటున్నాం. పనులు చేయడానికి భూమిపై మట్టి తవ్వాలంటే గడ్డపారలు, పారలు తామే తెచ్చుకుంటున్నాం. అవి సరిగా లేక పోవడం వల్ల మట్టి తీయడం కష్టంగా ఉందన్నారు. మట్టి తవ్వడానికి ఎక్కువ సమయం పట్టడం వల్ల చేతులకు బుగ్గలు వస్తున్నాయన్నారు. పార పాడైతే మేమే చేయించుకోవాలి. అదేవిధంగా ఉపాధి కూలీ పనులు చేస్తున్న సమయంలో కూలీలకు టెంట్లు వేయాలి. టెంట్లు వేయడం లేదు. ఎర్రటెండకు పనులు చేస్తే జ్వరాలు, వాంతులు అవుతున్నాయి. ప్రథమ చికిత్స అందించేందుకు అందుబాటులో లేకపోయింది. ఉపాధి పనులు చేసే చోట పూర్తి సౌకర్యాలు కల్పిస్తే ప్రాణాలకు ముప్పు ఉండదని కూలీల వాదన. ఉపాధి కూలీలకు పని చేసే చోట అన్నీ కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం అనేకసార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

అనంతరంపల్లి గ్రామంలో..

గ్రామంలో మొత్తం జాబ్ కార్డులు 208 జారీ చేయగా అందులో కూలీలు 435 మంది ఉన్నారు. యాక్టివ్ జాబ్ కార్డులు 173 ఉండగా యాక్టివ్ కూలీలు 323 పనిచేస్తున్నారు. వీరందరికీ వంద రోజులు పనులు కల్పించిన దాఖలాలు లేవు. మరో విషయం ఏమిటంటే ఈ గ్రామంలో 8 మంది కూలీలకు మాత్రమే ఇందిరమ్మ భరోసాకు ఎంపికయ్యారు. దీని ద్వారా రైతులకు నీటి నిల్వ చేసుకునే అవకాశం వస్తుంది. కట్ట కాలువలు రోడ్డు, తదితర వాటిని లెక్కచేస్తే కోట్లల్లో విలువ ఉంటుంది. సౌకర్యాలు మాత్రం ఎక్కడ లేవు.

గత సంవత్సరం కూలి డబ్బులు రాలేదు.



గత సంవత్సరం ఎండాకాలంలో చేసిన డబ్బులను రాలేదు. మా ఆయనకు రూ.2వేలు రావాలి, తనకు రూ.1500లు రావాలి. అధికారుల దృష్టికి తీసుకుపోయిన బ్యాంకులో ఇబ్బంది ఉందని చెప్పారు. వెంటనే డబ్బులు వచ్చేలా చూడండి.

-జనమ్మ కూలి.

ఏమైనా దెబ్బలు తగిలితే కష్టమే



ఉపాధి హామీ పనులు సమయంలో ఏమైనా దెబ్బలు తగులుతే కష్టమే.. గజ్వేల్ పోవాలి. ఇక్కడ మందులు డబ్బా లేదు. ప్రభుత్వం చొరవ చూపాలి. అన్ని ఏర్పాటు చేయాలి.

-ఆంజనేయులు కూలి

సర్వం ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి.



ఉపాధి కూలీలు పనిచేసే చోట కూలీలకు కావలసిన సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలి. పనులు చేసే సమయంలో ప్రమాదం జరుగుతే ప్రథమ చికిత్స అందుబాటులో ఉండాలి. వడదెబ్బ తలగకుండా చర్యలు తీసుకోవా లి. ప్రమాద బీమా ను వెంటనే పెంచి అమలు చేయాలి.

-సీపీఐ(ఎం) నాయకులు ఎల్లయ్య

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి.



ఉపాధి కూలీ పనులు చేస్తున్న ప్రతి ఒక్కరికి భూమితోనే సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వర్తింప చేయాలి. ప్రమాద బీమును రూ 1,50,000 నుండి 5 లక్షల వరకు పెంచాలి. పనిచేసే చోట కూలీలకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూడాలి. వంద రోజులు పనులు కల్పించాలి.

డీబీఎఫ్ నాయకులు ఏగొండ స్వామి

జీరో టిల్లేజ్ పద్ధతిలో పంటలకు మంచి దిగుబడి వస్తుంది

- ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు జే.విజయ్, పల్లవి.

నవతెలంగాణ-తొగుట



జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్నకు బదులుగా ప్రొద్దుతిరుగుడు సాగు చేయవచ్చునని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు జే. విజయ్, పల్లవి అన్నారు. మంగళవారం మండలంలోని ఘనపూర్ గ్రామంలో అక్కం స్వామి అనే రైతు పొలంలో ఎన్డిఎస్హెచ్ 1012 ప్రొద్దుతిరుగుడు సాగుపై రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పంటలను పరీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వానా కాలం వరి తర్వాత యాసంగిలో జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్నకు బదులుగా ప్రొద్దుతిరుగుడు సాగు చేయవచ్చునని అన్నారు. వరి కొయ్యకాలు కాల్చకుండా, పోలం దున్నకుండా జీరో టిల్లేజ్ పద్ధ తిలో పొద్దుతిరుగుడును వేసినపుడు మొలక శాతంలో ఏమి తేడా ఉండదని తెలిపారు. తద్వారా మొక్కల సాంద్రత మంచిగా ఉండటం, అంతే కాకుండా వరి కొయ్యకాలు కాల్చకుండా ప్రొద్దు తిరుగుడు సాగు చేయడంతో సాగు పద్ధతి మేలు చేస్తాయన్నారు. భూమిలోని సూక్ష్మజీవులు చనిపోకుండా భూమి సజీవంగా ఉండడం తద్వారా పంట దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దేవేందర్, ఘనపూర్ రైతులు పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-గజ్వేల్



స్థానిక స్వయం ప్రతిపత్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజ్వేల్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం సమన్వయ కర్త డాక్టర్ భవాని మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ స్కాటరింగ్ గురించి వివరించారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అలివేలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైన్స్ పట్ల అవగాహనతో ఉండాలని, వృక్ష శాస్త్ర విభాగాధిపతి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ సైన్స్ పట్ల చేయాల్సిన కృషిని గుర్తుచేస్తూ తమ వృత్తిని రీసెర్చ్ కోణంలో ఎంచుకోవాల్సినట్లుగా సూచించారు. ఈ సందర్భంగా కళాశాల లో 'తమకు నచ్చిన శాస్త్రవేత్త – జీవిత చరిత్ర' అనే అంశంపై ఉపన్యాస పోటీలో నిర్వహించి, మనోజ్ కుమార్, మదన్, హాజీబాబా లను విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, అధ్యాపకులు జ్యోతి, లావణ్య, శివ శంకర్, పద్మ, అమలాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

చేర్యాలలో తలెత్తుతున్న భూతగాదాలు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల ప్రాంతంలో భూ తగాదాలకు అధికార పార్టీ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెరలేపుతున్నాడని చేర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి అన్నారు. తన తాత నుంచి తనకు సంక్రమించాల్సిన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆరోపిస్తూ నిమ్మరాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక చేర్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నాను విరివింపజేసి రిజిస్ట్రేషన్ అయ్యేంతవరకు కార్యాలయం వద్దే ఉన్నారు. ఈ సందర్భంగా నిమ్మరాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. తమ తాత మాజీ మంత్రి నిమ్మ రాజిరెడ్డి మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో 1979లో కొనుగోలు చేసిన భూమిని రాజిరెడ్డి రాసిన విలునామా ప్రకారం తమ వాటకు రావలసిన 8 ఎకరాల 34 గుంటల భూమి తమ బాబాయ్ నిమ్మ ప్రభాకర్ రెడ్డి పేరుతో పట్టగల భూమి 17.29(17 ఎకరాల 29 గుంటల) భూమిలో తనకు రావలసిన సగం 8 ఎకరాల 34 గుంటల భూమిని తనకు కాకుండా మొత్తం భూమిని బాబాయి తన మామ మోహన్ రెడ్డి పేర రిజిస్ట్రేషన్ చేశాడని ఈ విషయంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. కాగితాలన్నింటిని తహసిల్దార్ కు చూపగా తమకు కోర్టు నుండి ఎలాంటి డైరెక్షన్ లేదని కాగితాల ప్రకారం సగం భూమి రావాల్సి ఉన్నా తాము రిజిస్ట్రేషన్ ఆపలేమని అన్నారని తెలిపారు. సీపీఐ(ఎం) సిద్దిపేట కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి సమస్యలు ఉన్నప్పుడు ఇరు వర్గాలను కూర్చోబెట్టి న్యాయం చేయాలి తప్ప ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వ్యవహార శైలి భూమి విషయంలో సరిగా లేదని గతంలో ఇటువంటి సంఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పై ఎలాంటి ద్వేషం లేదని ఇటువంటి వాటికి వత్తాసు పలుకుతున్న ప్రతాప్ రెడ్డి వైఖరి విషయంలోనే ఉందని అన్నారు. ఇప్పటికైనా ఇరు వర్గాలతో మాట్లాడి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, మాజీ వైస్ ఎంపీపి తాండ్ర నవీన్ రెడ్డి,ముస్త్యాల బాల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా : దేవునూరి రవీందర్

నవతెలంగాణ-సిద్దిపేట



నిరుద్యోగులకు అండగా నిలుస్త, వారి పక్షాన ప్రభుత్వంతో పోరాడుతానని ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి దేవుని రవీందర్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించా నన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు, పట్టభద్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే నిరాహార దీక్షకు కూడా వెనకాడనన్నారు. అందువలన ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని పట్టబద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎర్ర సాగర్, రాజలింగం, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు తెరలేపిన అభ్యర్థులు

- తాయిలాలను తిరస్కరించాలి
- ఉపాధ్యాయ, అధ్యాపకులకు టీఎస్ యూటీఎఫ్ పిలుపు

నవతెలంగాణ-చేర్యాల



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముగియడంతో కొందరు అభ్యర్థులు ప్రలోభాలకు తెరతీశారని, ఓటర్లకు నగదు పంపిణీ మొదలుపెట్టారని, పోటీలో ఉన్న అభ్యర్థులు తాము దిగజారి ఉపాధ్యాయుల విలువను దిగజార్చడం పట్ల టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్, కొడిపల్లి ప్రశాంత్ కుమార్ జిల్లా కార్యదర్శి టీఎస్ యూటీఎఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకటనలో వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ, అధ్యాపకులకు టీఎస్ యూటీఎఫ్ పిలుపు మేరకు తాచలాలను తిరస్కరించాలని అన్నారు. ఒక అభ్యర్థి పక్షాన గుర్తుతెలియని వ్యక్తుల ఎరూ.2000 ఫోన్ పే చేసి పూలు అని మెసేజ్ పంపారు. కొందరు ఓటర్లు వాటిని తిరస్కరించి వాపసు చేశారు. మరొక ప్రముఖ సంఘం (పీఆర్టీయూ) అభ్యర్థి పక్షాన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.1000, ఖమ్మంలో రూ.2000, మహబూబబాద్ జిల్లాలో రూ.5000 పంపిణీ చేసినట్లు సమాచారం. అధికార పార్టీ అధికార ప్రతినిధి అని చెప్పుకొనే అభ్యర్థి పక్షాన కొన్ని పాఠశాలల్లో ఓటరుకు రూ.2000 చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. జాతీయ పార్టీ తరపున ఇంటింటికి రూ 2 నుండి 5 వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. పలువురు ఉపాధ్యాయులు నగదు తీసుకోకుండా తిరస్కరించారు. వారిని అభినందిస్తున్నాము. ఉపాధ్యాయులకు తాము చేసిన సేవలను వివరించి ఓట్లడగటం కాకుండా డబ్బు పంపిణీ చేసి గెలవాలనుకోవటాన్ని తీవ్రంగా టీఎస్ యూటీఎఫ్ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల కమిషన్ డబ్బు పంపిణీని అడ్డుకోవాలని, పంపిణీ చేసే అభ్యర్థులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది చీకటి ఒప్పందం

- ఎమ్మెల్సీ ఎన్నికలలో నరేందర్‌రెడ్డిని గెలిపించాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-కోహెడ.



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడాన్ని చూస్తేనే బీజేపీతో చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకుందనే విషయం అర్థమవుతుందని, ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సింగరాయ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రయివేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని, ఆదానీ, అంబానీలకు ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్‌ఫోర్స్ నరేందర్‌రెడ్డికి ఓటు వేసి లౌకికవాదాన్ని గెలిపించాలన్నారు. పది ఏండ్లు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నిలబెట్టకుండా బీజేపీ పార్టీ అభ్యర్థికి రహస్యంగా సపోర్ట్ చేయడం సరైన విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్, అందె స్వామి, కనుకుట్ల శంకర్, పాల్గొన్నారు.

మల్టీపర్పస్ కార్మికులకు తప్పని తిప్పలు

నవతెలంగాణ-మిరుదొడ్డి





గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్మికులతో పని చేయిస్తూ గ్రామంలో అనేక రకాలైన పనులను నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు అందించడంలో విఫలవుతుందని మల్టీపర్పస్ కార్మికుడు సురేందర్ అన్నారు. గ్రామంలో బతుకమ్మ మెట్లు మురికి కాలువలు , గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ పనులతో పాటు అనేక రకాల పనులను మల్టీపర్పస్ కార్మికులతోనే చేపిస్తూనే ఉన్నారు. రెక్క ఆడితే గాని డొక్కాడని జీవితాల్లో ప్రతిరోజు గ్రామంలో వెట్టిచాగిరి చేస్తున్నా కానీ అధికారులు వారిపై అధిక భారం వేస్తున్నారని మల్టీపర్పస్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారానికి ఒకసారి ట్యాంకు శుభ్రం చేపిస్తున్నారనీ అన్నా రు. గ్రామంలో అనేక రకాలైన పనులు కార్మికులతో చేయిస్తు, కొంతమందిని మాత్ర మే నియమించి అధికారులు కార్మికుల తో వెట్టి చాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు. పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ కార్మికుల పట్ల సక్రమంగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

రాజ్యాంగం ప్రకారం వ్యాపారం ఎవరైనా చేసుకోవచ్చు

-20వ వార్డు కౌన్సిలర్ రియాజుద్దీన్

నవతెలంగాణ-సిద్దిపేట



రాజ్యాంగం ప్రకారం వ్యాపారం ఎవరైనా చేసుకోవచ్చనీ 20వ వార్డు కౌన్సిలర్ రియాజుద్దీన్ అన్నారు. మంగళవారం అయన మాట్లాడుతూ.. మతాలకు అతీతంగా అన్నదాములలాగ కలిసుండే సిద్దిపేటలో, ప్రశాంత వాతవరణాన్ని విద్వసం చేసే విధంగ చర్యలకు పాల్పడటం తగదని, అలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హలాల్ అంటే ఊంచడం అని అది కూడా కోర్టు చెప్పిందని సోషల్ మీడియా వేదికగా పోస్టును కొంతమంది వైరల్ చేస్తున్నారనీ, పిల్లలు పుట్టకుండా రాసాయానాలు కలపడం, కాన్సర్ వచ్చేలా ఎదో చేస్తున్నారని ఇలాంటి అర్థం, పర్థం లేని ఊహజనిత వార్తలను పోస్ట్ చేయడం సిగ్గు చేటన్నారు. ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా చర్యలకు పాల్పడం సరికాదన్నారు. పునరావృతం అయితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్యాదరి మధు, మజ్హర్ మాలిక్, ఖాజా పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డి వైపే మొగ్గు

- ఎమ్మెల్సీగా నిజాయితీగా పని చేశారని చర్చ

నవతెలంగాణ-చేర్యాల



ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. మొత్తం 12 జిల్లాల్లో విస్తరించి ఉన్న ఈ నియోజకవర్గంలో 25797 మంది ఓటర్లు ఉన్నారు. ఈసారి అలుగుబెల్లి నర్సిరెడ్డి విజయం సులువేనని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

నర్సిరెడ్డికి మద్దతుగా నిలిచిన 23 పైగా సంఘాలు.. ఈసారి అలుగుబెల్లి నర్సిరెడ్డికి టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ తో పాటు 23 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల మద్దతు ఉంది. నర్సిరెడ్డికి ప్రత్యర్థులుగా పోటీలో ఉన్న నలుగురు ఒకే సంఘానికి చెందిన వారైనా... విడివిడిగా పోటీ చేస్తుండటం ప్రధానంగా అలుగుబెల్లికి కలిసి వచ్చే అంశం.. అధికార పార్టీలో చేరి ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలను గాలికి వదిలేస్తారని చర్చ బలంగా సాగుతోంది. బీజేపీ అభ్యర్థి బరిలో ఉన్న ఉపాధ్యాయ వర్గాల్లో వారి బలం నామమాత్రంగానే ఉన్నది. దీనికి తోడు ఉద్యోగులు ఉపాధ్యాయుల ప్రధాన సమస్య అయిన సిపిఎస్ ను పరిష్కరించేం దుకు బిజెపి సిద్ధంగా లేదు. కార్పొరేట్లకు మించి ఉద్యోగ, ఉపాధ్యాయులను కేంద్ర ప్రభుత్వం ఆదాయపన్నును ముక్కు పిండి వసూలు చేస్తోంది. ఇవన్నీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విజయానికి తోడ్పడే ప్రధాన అంశాలుగా విశ్లేషకులు విశ్వసిస్తున్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ఫిబ్రవరి 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటీఎఫ్ నందు సామాన్య కార్యకర్తగా నా ప్రస్థానం ప్రారంభమై , మండల కార్యదర్శి, జిల్లా కార్యదర్శిగా ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షునిగా ఉపాధ్యాయ సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశానని, ప్రభుత్వ విద్య రంగా పరిరక్షణకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించని, తదనంతరం 2019 లో జరిగిన ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలిచిన నాటి నుంచి నేటివరకు ఉపాధ్యాయుల, అధ్యాపకుల గొంతుకగా సమస్యలన్నింటిపై శాసన మండలిలో, శాసన మండలి బయట స్పందిసున్నానని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపిస్తే నేటివరకు ఎమ్మెల్సీ బాధ్యతను ఎలా ఉపయోగించానో, అదే పద్ధతిలో ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి పాటుపడు తామని తెలిపారు.

పాఠశాలల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం









నవతెలంగాణ-నంగునూరు

తల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులకు గుర్తింపు తీసుకురావాలని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అన్నారు. మండలంలోని మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలు బోధించారు. జిల్లా విద్యాశాఖాధి. కారిగా పల్లారపు కృత్తిక, ప్రధానోపాధ్యాయురాలుగా బచ్చన్నపేట రక్షిత, జిల్లా ఉప విద్యాశాఖాధికారిగా గంగర బోయిన శివకుమార్, ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ బోధకులను ఎంపిక చేసి, విజేతలకు బహుమతులు అందజశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

నవతెలంగాణ-కొండపాక

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బందారంలో స్వయం పరిపాలన దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ హెూదాల్లో వ్యవహరించారు. జిల్లా విద్యాధికారిగా నిమ్మ అభిషేక రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలుగా రాగుల అర్చన, మండల విద్యాధికారిగా కట్ట అనురాధ, పీఈటిగా రాగుల అఖిల,ఉపాధ్యాయులుగా రవళి, అంజలి, స్రవంతి, పావని, అలేఖ్య, భవాని కల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు. అత్యుత్తమ విద్య బోధనగావించిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామచంద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎన్ వెంకట్రెడ్డి,వి నర్సిరెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, బాలకనకయ్య,మల్లారెడ్డి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఒక్క రోజు ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు గా భావన శ్రీ, కలెక్టర్ గా చెలికాని సాయిరాం, డీఈఓ గా సాయి తేజ,ఎంఈఓ గా శశాంక్, ఉపాధ్యాయులు గా సాయినాథ్,రాజేందర్,లిఖిత్ రెడ్డి, కార్తిక్,అర్చన, వైష్ణవి, కార్తీక లు విధులు చేపట్టారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయలు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ బోధనలో ఉత్తమ ప్రతిభ కనబ ర్చిన విద్యా ర్థులకు బహుమతులు అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్రా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, సమ సమాజ నిర్మాణంలో భావి భారత పౌరులుగా తమ వంతు పాత్ర పోషించాలని హెచ్ఎం బీ.పెంటయ్య పిలుపునిచ్చారు. మంగళవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా,ఉన్నత విద్యాధికారులుగా వ్యవహ రించి బోధించిన తీరు అభినందనీయమని హెచ్ఎం పెంటయ్య అన్నా రు.ఉపాధ్యాయులు మల్లారెడ్డి, వేణు, కవిత, జైపాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, లింగం, రవి ఉన్నారు.

కోటిలింగాల గుడిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-తొగుట



గురు మదనానంద సరస్వతీ పీఠం రాంపురం కోటిలింగాల గుడిలో పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధ వానంద సరస్వతీ స్వామి వారి సంపూర్ణ కృపా కటాక్ష పర్యవేక్షణలో ప్రారంభం అయిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు కొన సాగుతున్నాయి. బుధవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉదయం నుంచి పార్తివ లింగాలకు భక్తులతో అభిషేకము మధ్యాహ్నం 11 గంటలకు చెరుకు బాలమ్మ బాలకృష్ణారెడ్డి కళ్యాణ్ భవన్‌లో శ్రీ భవాని చంద్రమౌళీశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం, తదనంతరం పల్లకి సేవ సాయంకాలము దీపోత్సవం రాత్రి శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి వారి చే లింగో ద్భావకాలంలో స్పిటికలింగేశ్వరునికి అభిషేక కార్య క్రమం జరుగుతుంది జరుగును గురువారం రోజున పూర్ణాహుతి అన్నదాన కార్యక్రమాలు కొనసాగు తాయి.

పదిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి



నవతెలంగాణ-నవతెలంగాణ

పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రత్యేక అధికారి అంజలి అన్నారు. కంకోల్ ఉర్దూ మీడియం 10వ తరగతి ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించి విద్యార్థులతో బాగా ఇష్టపడి కష్టపడి చదవాలని అత్యధిక మార్పులు సాధించాలని విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి ఉమేష్, ఉపాధ్యాయులు రాములు, నసీం బేగం, తదితరులు ఉన్నారు.

అనుమానాస్పదంగా వృద్ధుడు మృతి

నవతెలంగాణ-సదాశివపేట



అనుమానాస్పదంగా వృద్ధుడు మృతి చెందిన ఘటన సదాశివపేట పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందాపూర్ గ్రామానికి చెందిన శివన్నగారి ఈశ్వరప్ప(78) సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. అయితే అతడి ఇంటి నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు సంగారెడ్డిలో ఉంటున్న అతడి కూతురు విజయలక్ష్మి, ఆమె భర్త సంజీవ్‌కు సమాచారం ఇచ్చారు. వారు ఈశ్వరప్ప ఇంటికి వచ్చి చూడగా.. విగతజీవిగా కనిపించాడు. అయితే తాగిన మైకంలో లేక ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో తలకు గాయమై మృతి చెందగా.. ఎవరూ చూడకపోవడంతో దుర్వాసన వస్తుండగా పక్కన ఇంటివారు తమకు సమాచారం ఇచ్చారని విజయలక్ష్మి తెలిపింది. ఈ మేరకు ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేష్ గౌడ్ తెలిపారు.



కళ్యాణానికి ఏర్పాట్లు సిద్ధం..

నవతెలంగాణ-దుబ్బాక

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని శివ మార్కండేయ దేవాలయంలో ఈనెల 26న నిర్వహించనున్న శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పద్మశాలి సమాజం అధ్యక్షులు జిందం గాలయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో శివపార్వతుల కల్యాణోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. పట్టణ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. యువజన సంఘం అధ్యక్షులు చేగూరి నరేష్, పలువురు పద్మశాలి సమాజ సభ్యులున్నారు.

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాటు చేశామని తహసీల్దార్ భూపాల్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, చల్లటి పందిల్లు, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు.న్యాల్‌కల్ జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాన్ని మండల గిర్దవర్ శ్యామ్‌రావుతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మండలంలో 398 పట్టభద్రులు, 25 ఉపాధ్యాయులు ఓటర్లు ఉన్నారన్నారు. వారికి రెండు బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద హద్నూర్ పోలీసులు కట్టుదిట్టంగా భద్రత చర్యలు చేపట్టనున్నారు.






శివరాత్రికి ఆలయాలు ముస్తాబు

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని నర్సన్నపేట, దామరకుంట, కర్కపట్ల కాశిరెడ్డిపల్లి గ్రామాలలో నేటి నుంచి 27 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మల్లికార్జున స్వామి ఆలయాలు విద్యుత్ దీపాలతో జిగేల్మంటోన్నాయి. మంగళవారంరాత్రి ఆల యం లోని ప్రధాన గర్భగుడిని విద్యుత్ దీపాలతో అలంకరి ంచారు. రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఆలయాలు ముస్తాబు కావడంతో శివంరాత్రి శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో నిర్వా హకులు నర్సన్నపేట యాదవసంఘం నాయకులు తదితరులున్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జహీరాబాద్



నేడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని కైలాసగిరి శివాలయంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వీరేశం గుప్తా తెలిపారు. ప్రతీయేడు మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉదయం 9 గంటల నుంచి 27వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఆలయంలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 27వ తేదీన ఉదయం మహా ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. తాగునీటి సౌకర్యంతో పాటు టెంట్లు , భక్తులకు ఎండ తాకిడి తగలకుండా అన్ని విధాల చర్యలను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సదానందం, సాయి రెడ్డి విట్టల్ రెడ్డి, చంద్రారెడ్డి, కల్వ శేఖర్ ,మధుసూదన్ జాజు, శ్రీనివాస్, అల్లాడి నర్సింలు, నరసింహారెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీకి ఘనంగా స్వాగతం

నవతెలంగాణ-సిద్ధిపేట

కరీంనగర్ వెళ్తూ పట్టణంలో ఆగిన టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన పట్టణంలో దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు కాలీముద్దీన్, కాంగ్రెస్ రాష్ట సెల్ బొమ్మల యాదగిరి, షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు



గత ప్రభుత్వంలోనే ప్రజల సంతోషం

- మాజీ కౌన్సిల్ సభ్యులు గుంటుక శిరీష రాజు.

నవతెలంగాణ-గజ్వేల్



గత ప్రభుత్వంలోనే ప్రజలు సంతోషంగా ఉండే వారిని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 19 వార్డు మాజీ కౌన్సిలర్ గుంటకు శిరీష రాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మున్సిపల్ ప్రజలు గత ఏడాదిన్నర కాలంగా కాంగ్రెస్ పాలనలో సంతోషంగా లేరని వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన చెందారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలు ప్రతి ఇంటికి అందినట్లు గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో మున్సిపల్ చైర్మెన్ స్థానం బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని ఆయన జోష్యం చెప్పారు.

బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

- ఎంపీ రఘు నందన్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన వారు కాంగ్రెస్, బీఆర్ఎ స్ పార్టీల పంచన చేరారని, కానీ ఓటర్ల సమస్యల పరిష్కా రానికి కృషి చేయలేదని, ఇద్దరు బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తా రని, నిరుద్యోగుల, ఉద్యో గుల సమస్యలు పరిష్కారం అవుతా యని ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. పట్టణంలోని కొండా భూదేవి గార్డెన్‌లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఎంపీ రఘు నందన్ రావులు పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థులను విజయాన్ని ఎవరు ఆపలేరని, మిగతా పార్లమెంట్ లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిదిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. అభ్యర్థి అంజిరెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారని, నిరుద్యోగులను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శంకర్, నాయకులు వేణు, విభీషణ్ రెడ్డి, సంతోష్, హైందవి, ఉమారాణి, వెంకటేశం, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.